

‘ఈనాడు’ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి హాజరై మాట్లాడుతున్న అదనపు డీసీపీ శ్రీధర్‌రెడ్డి, వేదికపై సీఐ సుభాష్‌చంద్రబోస్, సుధాకర్ పైపుల ప్రాంతీయ అధికారి రాము, ఎస్.ఎస్..ఆర్ కళాశాల యజమాని మారయ్యగౌడ్, ‘ఈనాడు’ యూనిట్ మేనేజర్ తుమ్మల వెంకటేశ్వర్లు, నవీపేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, కేర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, జయ ఆసుపత్రి వైద్యుడు ప్రేమానందం. (మరిన్ని వివరాలు 11లో)

ఈనాడు
నిజామాబాద్
గురువారం 4 జనవరి 2018 16 పేజీలు

లెక్క తేలుతుంది...

● జంతు గణనకు ముహూర్తం ఖరారు ● నిజామాబాద్ జిల్లాలో 25 గ్రూపులు

● కామారెడ్డి జిల్లాలో 119 సమూహాలు ● 22 నుంచి 28 వరకు కొనసాగనున్న సర్వే



న్యూస్‌టుడే, ఖలీల్‌వాడి, (నిజామాబాద్)

అడవిలో ఏయే జంతువులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటి ఆనవాళ్లతో లెక్కించనున్నారు. దీని కోసం అటవీ అధికారులు ముహూర్తాన్ని ఖరారు చేశారు. గత మూడు సంవత్సరాలుగా జంతు గణన అటకెక్కిన విషయం తెలిసిందే. ఇది లేకపోవడంతో అడవిలో ఎన్ని రకాల జంతువులు ఉన్నాయి, వాటి స్థితిగతుల విషయం ఎవరికీ తెలియని పరిస్థితి. దీంతో జిల్లాలోని పలు చోట్ల పలు కారణాల వలన జంతువులు మృత్యువాత పడుతూ వచ్చాయి. ఎట్టకేలకు స్పందించిన అధికారులు ఈ గణనను చేపట్టడానికి నిర్ణయించారు.

వారం రోజుల పాటు గణన

అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగే జంతు గణన వారం రోజుల పాటు జరుగనుంది. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. గణనను సులభతరంగా పూర్తి చేయడానికి నిజామాబాద్ డివిజన్‌కు 16గ్రూపులు, ఆర్మూర్ డివిజన్‌కు 9 గ్రూపులుగా, కామారెడ్డి డివిజన్‌లో 65, బాన్సువాడ డివజన్‌లో 54 గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఒక్క జట్టులో ఒక సెక్షన్ అధికారి, ఇద్దరు బీట్ అధికారులు ఉంటారు. కేటాయించిన బీట్ పరిధిలో ఎలాంటి జంతువులు సంచరిస్తున్నాయి.. వాటి ఆనవాళ్ళ గుర్తించి రికార్డులో నమోదు చేస్తారు. ఇలా అడవిలోని ప్రధాన జంతువుల వివరాలను సేకరిస్తారు.

మూడేళ్లుగా మోక్షం లేదు

జంతువుల గణన ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి చేపట్టాల్సి ఉంటుంది. 2014లో చేపట్టిన జంతు గణన తరువాత ఇప్పుడు 2018లో చేస్తున్నారు. మూడు సంవత్సరాలకు ఇప్పుడు ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. అటవీ ప్రాంతంలో లోతుగా సర్వేచేసి వీటి గణన చేపట్టాల్సి ఉంటుంది. అందుకని దీనిని వాయిదా వేస్తూ వస్తోంది. ప్రతి ఏడాది అడవిలో జన్యప్రాణులు మృత్యువాత పడుతూ వస్తున్నాయి. ఈ విషయం ఉన్నతాధికారుల వరకు చేరడంతో జంతువుల గణన చేపట్టాలని ఆదేశించారు. అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో వన్యప్రాణుల సంఖ్యను అటవీ అధికారులు లెక్కించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జిల్లాలోని నిజామాబాద్ డివిజన్‌లో అటవీ విస్తీర్ణం 52,133 హెక్టార్లు, ఆర్మూర్ డివిజన్‌లో 33,778 హెక్టార్ల అడవి ఉంది. అలాగే కామారెడ్డి డివిజన్‌లో 43,200 హెక్టార్లు, బాన్సువాడ డివిజన్‌లో 39,100 హెక్టార్ల అడవి కలిగి ఉంది. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో నిజామాబాద్ ఉత్తరం, దక్షిణం, వర్ని, ఇందల్‌వాయి రేంజ్‌లు, ఆర్మూర్ పరిధిలో ఆర్మూర్, సిరికొండ, కమ్మర్‌పల్లి రేంజ్‌లున్నాయి. కామారెడ్డి డివిజన్‌లో కామారెడ్డి, మాచారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, బాన్సువాడ డివిజన్‌లో బాన్సువాడ, పిట్లం, గాంధారి, జుక్కల్ దీనిలో వన్యప్రాణుల గణనకు ప్రత్యేకంగా బ్లాకులుగా (మిగతా 2లో)

2014లో నిర్వహించిన జంతు గణనలో ప్రధాన జంతువుల సంఖ్య

చిరుతలు	జింకలు	నీల్‌గాయ్	దుప్పిలు	సాంబర్	నెమళ్లు
07	28	97	180	97	380

కొండముచ్చులు : 39 అడవి పందులు : 229





ఈ చిత్రంలో కనిపిస్తోంది నవీపేట మండలం పాత కమలాపూర్ ప్రాథమిక పాఠశాలలోని తరగతి గది. ఇందులో ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. కాని ప్రస్తుతం ఇద్దరూ సెలవులపై వెళ్లడంతో పక్క పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నారు.

దారితప్పుతున్నాయ్...!

■ బోగస్ హాజరుతో పాఠశాలల నిర్వహణ
■ చైల్డ్ ఇన్‌ఫో నమోదులో ఇష్టారాజ్యం
■ అక్రమాల బాటలో విద్యాలయాలు

న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

విద్యాలయాలు మేధావులను తయారుచేసే కర్మాగారాలు.. విద్యార్థులకు నైతిక విలువలు.. జ్ఞానాన్ని..మంచిని నేర్పించాల్సిన పవిత్ర నిలయాలుగా ముందుకుసాగాలి. కాని కొన్ని పాఠశాలలు మాత్రం అవినీతికి నిలయాలుగా మారుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు పైపై హంగులతో సామాన్యులను ఆకట్టుకొని మోసానికి ఒడిగడుతున్నాయి. తల్లిదండ్రులను (మిగతా 2లో)

సహకార పోరుపై సందిగ్ధం!

నెలాఖరుకు ముగియనున్న పదవీకాలం ■ పొడిగింపుపై తలోమాట
■ కలెక్టర్లకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పజెప్పే అవకాశం

న్యూస్‌టుడే, ఇందూరు

నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఎన్డీసీసీబీ) పాలకవర్గం పదవీకాలం దగ్గరపడింది. మరో నెల రోజుల్లో



జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం

వీరు పదవీ విరమణ కానుండడంతో ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారనే దానిపై సందిగ్ధం ఏర్పడింది. ఉన్న పాలక వర్గాలను కొనసాగిస్తారా? లేక పక్కరాష్ట్రం వలే కలెక్టర్లకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పజెబుతారా అనే దానిపై తలో మాట తలుస్తున్నారు. ఇటీవల వరంగల్, ఖమ్మం డీసీసీబీల్లో జరిగిన అవినీతి, అక్రమాలు ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించడంతో ప్రస్తుత ఎన్నికలపై ప్రభావం చూపిందనే ప్రచారం ఉంది. లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జులైలో ప్రభుత్వం రైతులకు ఏటా రూ. 8 వేల పెట్టుబడి ప్రోత్సాహకం ఇచ్చిన తర్వాత ఎన్నికలకు వెళ్లే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈపాటికే నోటిఫికేషన్ రావల్సింది..

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో 141 సహకార సంఘాలున్నాయి. ఇందులో (మిగతా 2లో)

లోపలి పేజీల్లో...

సహకార పోరుపై సందిగ్ధం!

(మొదటి పేజీ తరువాయి) 1.52 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఐదేళ్లకోసారి మార్చి లోపు సహకార సంఘాల ఎన్నికలు జరుగుతాయి. అయితే ఈపాటికే ఎన్నికలకు సంబంధించి ఎలాంటి షెడ్యూలు విడుదల కాలేదు. కనీసం సభ్యత్వాలు, నిర్వహణకు అవసరమైన విషయాలపై కూడా సహకార అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ప్రభుత్వం నుంచి ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

పంచాయతీ ఎన్నికల తర్వాతే ఏదైనా..

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే జరిగే సహకార ఎన్నికలు ఈసారి మాత్రం తదనంతరం నిర్వహించే పరిస్థితి కనిపిస్తోంది. ఈపాటికే గ్రామ పంచాయతీల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మే నెల వరకు జరిపే పరిస్థితి కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. వీటి తర్వాత ప్రభుత్వం సహకార ఎన్నికలకు వెళ్తుందా? అనేది తెలియరానుంది. ముఖ్యంగా రైతులకు ఎకరాకు ఏటా రూ. 8 వేల చొప్పున పెట్టుబడి ప్రోత్సాహం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం దానిని తమకు అనుకూలంగా చేసుకునేందుకు ఎన్నికలను వచ్చే ఖరీఫ్ తర్వాత నిర్వహించవచ్చనే అభిప్రాయానికి బలం చేకూరుతోంది.

కలెక్టర్లకు బాధ్యతలు అప్పజెప్పవచ్చు..!

ప్రస్తుతమున్న పాలకవర్గాల పదవీకాలం పూర్తవగానే డీసీసీబీ పాలన వ్యవహారాలు జిల్లా కలెక్టర్లకు అప్పజెప్పవచ్చని తెలుస్తోంది. పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఇలాగే కొనసాగిస్తున్నారనే సమాచారం పాలకవర్గాలను కలవరపెడుతోంది. దీనికి తోడు తాజాగా వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సహకార బ్యాంకుల్లో పాలకవర్గం అవినీతి అక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగడంతో కలెక్టర్ల కనుసన్నలలోనే ఉంటే మంచిదనే ఆలోచన కూడా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఇప్పట్లో ఎన్నికలు లేనట్లే....

శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి, నిజామాబాద్.

సహకార ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. సభ్యుల పదవీకాలం ఈనెలాఖరుకు కొందరిది, ఫిబ్రవరిలో మరికొందరిది ముగియనుంది. ఈపాటికే ఓటర్ల జాబితా, ఎన్నికల ఏర్పాట్లు చేసేది. సర్కారు ఉత్తర్వుల ప్రకారం ముందుకువెళ్తాం.

ఎలాంటి సమాచారం లేదు

గంగాధర్‌రావు పట్వారీ, ఛైర్మన్, ఎన్డీసీసీబీ.

రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గం నుంచి కూడా ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందడం లేదు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తుందనేది తెలియలేదు. పాలకవర్గాలను కొనసాగిస్తుందని ఆశిస్తున్నాం. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థులే అధికారంలోకి వస్తారని గట్టిగా చెప్పవచ్చు.

దారితప్పుతున్నాయ్


(మొదటి పేజీ తరువాయి) ఆకర్షించి డబ్బులు దండుకొని విద్యార్థుల పేర్లు మాత్రం ఇతర పాఠశాలలలో నమోదు చేస్తున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లోనేతై ఎక్కువ హాజరు చూపి ప్రజాధనాన్ని తింటున్నారు. బోగస్ హాజరు, అనుమతుల్లేని పాఠశాలల నిర్వహణతో అపహాస్యం పాలుచేస్తున్నారు.

అంతా బోగసే..

జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 460 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 1.10 లక్షల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. అయితే కొన్ని అనుమతులున్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా ఇతర పాఠశాలల్లో పేర్లు నమోదు చేసి నిత్యం హాజరువేస్తున్నారు. ఇలా తల్లిదండ్రులను మోసం చేసి అందినకాడికి దండుకుంటున్నారు. సమాజాన్ని, విద్యావ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారు. జిల్లాలో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాల్లో ఇలాంటి మోసానికి పాల్పడుతున్నట్లు సమాచారం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ తప్పుడు హాజరు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పాఠశాలలు జిల్లాలో సుమారు పది వరకు అధికారులే గుర్తించారు. ఇక గుర్తించని పాఠశాలలు ఎన్నుంటాయో.



ఈ చిత్రంలో కనబడుతోంది మోపాల్ మండలం బిక్కునాయక్ తండా. ఈ పాఠశాలలో వాస్తవానికి 12 మంది విద్యార్థులుంటారు. కాని యూడైస్‌లో మాత్రం 22 మంది అని తప్పుడు లెక్కలు చూపారు.



ఈ చిత్రంలో కనబడుతోంది పదో తరగతి నామినల్‌రోల్స్ పత్రం. జిల్లాకేంద్రానికి చెందిన ఒక ప్రైవేటు పాఠశాల నవంబర్‌లో విద్యార్థులు ప్రవేశం పొందినట్లు చూపారు. ఇతర పాఠశాల నుంచి తమ పాఠశాలలోకి చేర్పించుకొని పరీక్షలను రాయిస్తున్నారు.

అనుమతులు లేవు..

జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలు తెరమీదకొస్తున్నాయి. వాస్తవానికి ప్రాథమిక పాఠశాలలకు రూ.25 వేలు చెల్లించి డీఈవో ద్వారా అనుమతులు తీసుకోవాలి. ఉన్నత పాఠశాలలకు రూ.50 వేలు చెల్లించి ఆర్జేడీ ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుంది. కాని ఇవేమీ పాటించకుండానే కొన్ని పాఠశాలలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని నవీకరణ చేసుకోవడంలోనూ అలసత్వం వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇటీవల విద్యాశాఖకు అందజేసిన పదో తరగతి నామినల్ రోల్స్‌ని పరిశీలిస్తే ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఆ పాఠశాలలకు అనుమతులు లేని కారణంగా ప్రస్తుతం ఇతర పాఠశాల నుంచి పరీక్షలు రాయాల్సి వస్తోంది.

ఇటీవలే విచారణ..

జిల్లా విద్యాశాఖలో నెలకొన్న అవినీతి ఆరోపణలపై ఇటీవల జేడీ స్థాయి అధికారి విచారణ జరిపారు. ప్రైవేటు పూర్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల అనుమతులపైనా విచారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం ప్రతినిధుల నుంచి అధికారి వివరణ కోరారు. అలాగే నిజామాబాద్ ఎంఈవో కార్యాలయంలోనూ పదో తరగతి ఎన్‌ఆర్‌పైన విచారణ జరిపారు. స్వయంగా విద్యాశాఖాధికారే సుమారు ఆరు పాఠశాలల్లో ఎన్‌ఆర్‌ల అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. దీంతో వాటిపైన విచారణ చేపట్టాలని ఆదేశించారు.

సర్కారు బడుల్లోనూ..

ప్రైవేటు పాఠశాలల్లో డబ్బులు దండుకొని మోసానికి ఒడికడితే సర్కారు బడుల్లో మరో కోణంలో అవినీతి రాజ్యమేలుతోంది. చైల్డ్ ఇన్ఫోలో విద్యార్థుల సంఖ్య ఒకటుంటే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. మోపాల్ మండలం బిక్కునాయక్ తండా, నిజామాబాద్ మండలం సారంగపూర్ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌తండాలో బోగస్ హాజరు వేస్తున్నట్లు సమాచారం. పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉండటంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మరీముఖ్యంగా పాఠశాలల నిర్వహణ కూడా ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. నవీపేట మండలం పాత కమలాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 22 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. అయితే ప్రస్తుతం ఇద్దరు సెలవుల్లో ఉన్నారు. అధికారికంగా సెలవులిచ్చినా ఇద్దరికి ఒకేసారి ఇవ్వడంపై విమర్శలకు తావిస్తోంది. అయితే పక్క పాఠశాల ఉపాధ్యాయుడు ప్రస్తుతం వీరికి బోధిస్తున్నారు.

పూర్తి సమాచారం సేకరిస్తున్నాం

- రాజేశ్, విద్యాశాఖాధికారి

యూడైస్‌లో భాగంగా పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నాం. తేడా కనిపిస్తే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం. ఇటీవల చోటుచేసుకున్న ఎన్‌ఆర్‌ల అవకతవకలపై విచారణ చేపడుతున్నాం. ఏమాత్రం తేడా ఉన్నా వదిలేది లేదు.

క్రీడల ఔన్నత్యాన్ని చాటాలి

జిల్లా అదనపు డీసీపీ శ్రీధర్‌రెడ్డి

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపు ఓటములను పక్కనబెట్టి క్రీడాస్ఫూర్తిని చాటాలని, క్రీడల గొప్పదనాన్ని, ఔన్నత్యాన్ని చాటాలని అప్పుడే నిజమైన విజేతలుగా నిలుస్తారని జిల్లా అదనపు డీసీపీ శ్రీధర్‌రెడ్డి ఉద్ఘాటించారు. 'ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్' ముగింపు ఉత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలిచిన వారు గొప్పకాదు, ఓడినవారు కుంగిపోరాదన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని గౌరవించి ఆడినప్పుడే నిజమైన క్రీడాకారులుగా మెప్పు పొందుతారని వివరించారు. క్రీడలు జాతీయభావాన్ని పెంపొందిస్తాయని, ఐక్యతను చాటుతాయన్నారు. క్రీడల విశిష్టతను గుర్తించి గొప్ప క్రీడాకారులుగా ఎదిగేందుకు శ్రమించాలన్నారు. 'ఈనాడు' సంస్థ 11 ఏళ్లుగా క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి తుమ్మల వెంకటేశ్వర్లు మాట్లడుతూ.. ఆటల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. విన్నర్స్, రన్నర్స్ ఇద్దరూ గౌరవించబడుతారని పేర్కొంటూ ఇదే చివరి పోటీ కాదని గుర్తించాలన్నారు. జీవితంలో ఎన్నో అవకాశాలు వస్తాయన్నారు. క్రీడాస్ఫూర్తిని చాటి జీవితంలో విజేతలుగా నిలువాలని క్రీడాకారులకు ఉద్బోధించారు. టోర్నీ విజేతలకు, రన్నర్స్‌కు, పోటీపడ్డ కళాశాలలకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ ప్రాంతీయ ప్రాయోజకులు సుధాకర్ పైపుల ప్రతినిధి రాము, జిల్లా ప్రాయోజకులు ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం మారయ్యగౌడ్, మరో ప్రాయోజకులు కేర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం నరాల సుధాకర్, టోర్నీకి వైద్య సేవలను అందించిన జయ ఆసుపత్రి వైద్యులు ప్రేమానందం, నవీపేట పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, నగర సీఐ సుభాష్‌చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి శ్రీధర్‌రెడ్డి, ఇతర అతిథులు క్రికెట్ విజేతలకు కప్‌లను అందజేశారు.

పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం ఎల్లంపేటలో పదో తరగతి విద్యార్థిని భుక్యా హారిక (15) ఉరేసుకొని బుధవారం ఆత్మహత్య చేసుకుంది. మాచారెడ్డి ఎస్సై కృష్ణమూర్తి కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన విద్యార్థిని కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఆమె బుధవారం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఉరేసుకుంది. ఆమె ఆత్మహత్యతో గ్రామంలో విషాదం అలుముకుంది. తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.



భుక్యా హారిక మృతదేహం

జీవనభృతి చెల్లించాలని ధర్నా

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ మండలం గొట్టిముక్కులకు చెందిన జీవనభృతి లబ్ధిదారులు బుధవారం దోమకొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గత 3-4 నెలలుగా తమకు బీపీఎం పింఛను అందించటం లేదని వారు ఆరోపించారు. బీపీఎంను అడిగితే ఇష్టానుసారంగా సమాధానం చెబున్నారన్నారు. ఈ మేరకు దోమకొండ మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు. సీఐటీయూ జిల్లా నాయకులు నాగారపు ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. త్వరగా జీవనభృతి అందించేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.



జంతు గణనపై క్షేత్రస్థాయిలో శిక్షణ పొందుతున్న అటవీ అధికారులు

లెక్క తేలుతుంది.

(మొదటి పేజీ తరువాయి) మార్చి లెక్కిస్తారు. ఇలా పూర్తి చేసిన దానిని ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు.

అధికారులకు ప్రత్యేక కార్యశాల

అడవిలోని జంతువులను లెక్కించడానికి క్షేత్రస్థాయిలో పని చేసే అటవీ అధికారులకు ప్రత్యేకంగా కార్యశాల ఏర్పాటు చేసి శిక్షణ అందించారు. అడవిలో ఎలాంటి జంతువులు సంచరిస్తున్నాయి.. వాటిని ఎలా గుర్తించాలి. . ఎంత మేరకు వాటి సంఖ్య అడవిలో ఉంటుందనే వివిధ అంశాలపై శిక్షణ అందజేశారు. దీని ప్రకారం క్షేత్రస్థాయి అధికారులు జంతుగణన చేపట్టాల్సి ఉంటుంది. అధికారులు దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. ఏ ఒక్కబీట్‌ను వదలకుండా పూర్తిగా గణన చేపట్టనున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి అడవిలో తిరిగే ప్రాంతాలపై మార్కింగ్ వేయనున్నారు. దీని ప్రకారం అక్కడ దారిని ఏర్పాటు చేసి గణన చేపడుతారు.

వారం రోజుల పాటు సర్వే

ప్రసాద్, నిజామాబాద్ డీఎఫ్‌వో



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 22 నుంచి 28వ తేదీ వరకు జంతు గణన చేపట్టనున్నాం. ఇందు కోసం క్షేత్రస్థాయిలో పని చేయనున్న అటవీ శాఖ అధికారులకు ప్రత్యేకంగా శిక్షణ అందించాం. దీనికి అనుగుణంగా అడవిలో ఎన్ని రకాల జంతులు ఉన్నాయనేది ఒక అంచనా వస్తుంది. ఇచ్చిన గడువులో జంతువుల గణనను పూర్తి చేస్తాం.

స్మార్ట్‌గా నేర్చేసుకుందాం

◆ తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు వేర్వేరుగా

◆ అందుబాటులో 1-10వ తరగతి పాఠ్యాంశాలు

◆ ఎఫెక్టివ్ లెర్నింగ్ యాప్‌ను రూపొందించిన విద్యాశాఖ



ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థి పేరు మౌనిక. ఆమెకు ఆంగ్లమంటే భయం. వ్యాకరణంలో తడబాటు ఉంది. దీంతో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు వెనుకడుగు వేసింది. ఉపాధ్యాయుడు ఎన్నిసార్లు చెప్పినా ఇబ్బందులు ఎదుర్కొన్నానని పేర్కొంది. ప్రస్తుతం ఈ- లర్నింగ్ యాప్ ద్వారా ఆంగ్లంపై పట్టు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొంటోంది. పూర్తి స్థాయిలో సబ్జెక్టుపై భయం పోవడానికి దృష్టి సారించానని చెబుతోంది. ఈ యాప్ ద్వారా వ్యాకరణ దోషాలు, సులభ రీతిలో విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తోంది వివరిస్తోంది.



ఈ విద్యార్థి పేరు ప్రణయ్. గణితంలో సూత్రాలు, ఇతర గణాంకాల విషయంలో చాలా తికమకకు గురయ్యేవాడు. ఉపాధ్యాయులు ఎంత బోధించినా మెదడుకెక్కడం లేదని విద్యార్థి వాపోయాడు. ఈ -లర్నింగ్ యాప్ వచ్చాక పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయని ఈ విద్యార్థి చెబుతున్నాడు. అంశాల వారీగా సమాచారం బాగుందని, గణాంకాలను సులభ పద్ధతిలో అర్థం చేసుకునేలా యాప్‌ను రూపొందించడంతో ఇబ్బందులు తొలగాయని పేర్కొన్నాడు.



➻ యాప్‌ను తెరవగానే ఫ్రీ లెర్నింగ్, తెలుగు, ఆంగ్ల మాధ్యమ ఆప్షన్లు కనిపిస్తాయి. ➻ విద్యార్థుల సౌకర్యార్థం నచ్చిన అంశాలను ఎంపిక చేసుకునే వీలుంది. ➻ విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించేందుకు అదనపు స్కిల్ ఆప్షన్ దోహదపడుతోంది.

న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

సాంకేతిక పరిజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతోంది. విద్యాబోధనలో వినూత్న మార్పులకు దోహదం చేస్తోంది. సాంకేతికతను వినియోగిస్తూ స్మార్ట్‌ఫోన్ల ద్వారా విద్యార్థులకు విద్య, సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టింది. విద్యాశాఖ 1-10వ తరగతి వరకు విద్యార్థుల కోసం సరికొత్త యాప్‌ను తీసుకొచ్చింది. ఎఫెక్టివ్ లర్నింగ్ పేరిట రూపొందించిన ఈ యాప్‌లో ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అందుబాటులోకి తెచ్చింది.

ఇదీ జిల్లా పరిస్థితి..

నిజామాబాద్ జిల్లాలో మొత్తం 1766 పాఠశాలలుండగా వీటిలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1322 ఉన్నాయి. వీటిలో ప్రైవేటు పాఠశాలలు 444 ఉన్నాయి. ప్రభుత్వ బడుల్లో 1.37 లక్షలు, ప్రైవేటులో 1.32 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కామారెడ్డిలో మొత్తం 1267 పాఠశాలలున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1051 ఉండగా ప్రైవేటు బడులు 173 ఉన్నాయి. ప్రభుత్వంలో 1.07లక్షలు, ప్రైవేటుగా 65 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులు పరీక్షల సమయంలో విపణిలో అందుబాటులో ఉండే మాదిరి ప్రశ్నపత్రాలను కొనుగోలు చేస్తుంటారు. అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో రోజుల తరబడి బడులకు వెళ్లని వారికి ఈ యాప్ చక్కగా ఉపయోగపడుతుంది. క్షేత్రస్థాయిలో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేలా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఎఫెక్టివ్ లర్నింగ్‌లో 1-10 తరగతి వరకు పాఠ్యాంశాలున్నాయి. ఫ్రీ లర్నింగ్ విద్యార్థుల సౌకర్యార్థం రైమ్స్, నీతి కథలు, దేశభక్తి గీతాలను పొందుపరిచారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమం విద్యార్థులకు ప్రత్యేకంగా వెసులుబాటు ఉంది. ఇందులో ఆయా పాఠ్యాంశాలకు చెందిన దృశ్యాలు, ఇతర సమాచారం నిక్షిప్తమై ఉంది. యూట్యూబ్ అనుసంధాన లింక్‌లు అందుబాటులో ఉన్నాయి.

నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు

➻ విద్యార్థులకు చదువులతో పాటు అదనంగా నైపుణ్యాలను పెంపొందించే విధంగా యాప్‌ను రూపొందించారు. ➻ యాప్‌లో అదనపు స్కిల్స్ ఆప్షన్‌ను క్లిక్ చేయగానే ఒకేషనల్ స్కిల్స్, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేకింగ్, కిచెన్ గార్డెన్ తదితర ఆప్షన్లు కనిపిస్తాయి. ➻ గృహాలంకరణ, కాగితపు ఆకృతుల రూపకల్పనకు అనువుగా నేర్చుకునేందుకు ఈ యాప్‌లో అవకాశం కల్పించారు.



త్రికోణమితి, గణిత సూత్రాలు సులువుగా అర్థమవుతాయి

ఆధునిక పరిజ్ఞానంతో బోధనకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు సులభ విధానంలో పాఠాలు అర్థమయ్యేలా ఈ-లర్నింగ్ యాప్ చక్కగా ఉపయోగపడుతోంది. చరవాణిలో ఈ యాప్ ద్వారా ఆయా మాధ్యమాల సమాచారం తెలుసుకోవచ్చు. గణిత సూత్రాలు, త్రికోణమితి, వైశాల్యం తదితర అంశాలను అధ్యయనం చేసేందుకు అనువుగా ఉంది. **- ప్రేమ్‌సాగర్, గణిత ఉపాధ్యాయుడు, ఉప్పల్‌వాయి**



విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది

ఎఫెక్టివ్ లర్నింగ్ యాప్ ద్వారా విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. చరవాణిలో ఎప్పటికప్పుడు పాఠాలు వినే వెసులుబాటు ఉంది. ప్రభుత్వ విద్యార్థులు తమ తల్లిదండ్రుల చరవాణిలో ఖాళీ సమయాల్లో ఈ యాప్ ద్వారా చక్కగా నేర్చుకోవచ్చు.

- మదన్‌మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి



డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా

- ➻ ఏ స్మార్ట్‌ఫోన్‌లోనైనా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ➻ గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఎఫెక్టివ్ లర్నింగ్ అని నమోదు చేయాలి
- ➻ ఈ లెర్నింగ్ అని కనిపించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ➻ యాప్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత ఐకాన్‌ను క్లిక్ చేస్తే పాఠ్యాంశాలను చదువుకోవచ్చు.





రాజంపేటలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జేసీ సత్తయ్య

మహిళ అక్షరాస్యతతోనే పురోభివృద్ధి: జేసీ

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: మహిళా అక్షరాస్యతతోనే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని జిల్లా సంయుక్త పాలనాధికారి సత్తయ్య పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాజంపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు ఇళ్లు విడిచి బయటకు రాని పరిస్థితుల్లో ముందుకొచ్చి సావిత్రిబాయి విద్య నేర్చుకోవడంతో పాటు మహిళా విద్యకు తోడ్పాటునందించారన్నారు. ఆమె స్ఫూర్తితోనే అనేక మంది మహిళలు విద్యనేర్చుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులను సన్మానించారు. సన్మానం అందుకున్నవారిలో రాగిణి, పంచశీల, మామిండ్ల లావణ్య, జయశ్రీ, శివానంద, వినోద, అమినా ఉన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్, ప్రధానోపాధ్యాయులు సుమలత, నళినిదేవి, శివప్రసాద్, శంకర్, లింగం, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీ తెలంగాణ ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 2 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి.ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ.రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి.

విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

26 నుంచి రైతులకు డిజిటల్ పాసుపుస్తకాలు

పాలనాధికారి సత్యనారాయణ

భిక్కనూరు, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం నుంచి రైతులకు డిజిటల్ పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని పాలనాధికారి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం ఆయన భిక్కనూరు, రాజంపేట మండలాల్లో భూప్రక్షాళన ఆన్‌లైన్ నమోదు వివరాలను పరిశీలించి మాట్లాడారు. రైతుల వద్ద నుంచి సేకరించిన సమాచారాన్ని 7 రకాల రికార్డుల్లో, 11 రకాల అనగ్జరీల్లో పొందుపరుస్తున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత చేతిరాత పహాణీలు, వన్‌బీ దస్త్రాలను ఈ నెల 18 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 8.38 లక్షల ఎకరాల భూమి ఉండగా అందులో 1.33 లక్షల ఎకరాల భూమిని అసైన్డ్ చేశామన్నారు. అందులో 12460 ఎకరాల భూమి నిబంధనలకు విరుద్ధంగా పీవోటీ చేసి ఇచ్చారన్నారు. ఈ భూముల వివరాలను అనగ్జరీ-7లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం నేతృత్వంలో మహమ్మద్ అలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ తీసుకునే నిర్ణయం ప్రకారం వాటిపై చర్యలు ఉంటాయన్నారు. సర్వే పూర్తయిన నేపథ్యంలో 22 వేల ఎకరాల్లో భూమిని సర్వేయర్లతో కొలతలు వేయించి హద్దులు చూపిస్తామన్నారు. 1277 ఎకరాల భూములకు సాదాబైనామాలు ఉన్నాయన్నారు. 371 ఎకరాల భూముల్లో పట్టా లేకుండానే సాగు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. దేవాదాయ భూములు, వక్ఫ్‌భూముల తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. సర్వే పూర్తయిన తర్వాత జిల్లా వ్యాప్తంగా 11 ఎకరాల భూమి తగ్గిందన్నారు. ముఖ్యంగా గాంధారి, లింగంపేట, తాడ్వాయి మండలాల్లో ఎక్కువగా నకిలీ పట్టాపాస్ పుస్తకాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను, తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి, జగదీశ్‌లు పాల్గొన్నారు.



భిక్కనూరులో వివరాలు తెలుసుకుంటున్న పాలనాధికారి సత్యనారాయణ

పేదింటి కల సాకారం

తాడ్కోల్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: పేదింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాడ్కోల్ పంచాయతీ పరిధిలోని ఎర్రమన్నుకచ్చలో రూ. 2.52 కోట్లతో 50 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి తీరుతామన్నారు. నియోజకవర్గంలో 3000 రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయన్నారు. అవసరమైతే ఇంకా మంజూరు చేయిస్తానన్నారు. నాటి ప్రభుత్వాలు గూడు లేని నిరుపేదల్ని పట్టించుకోలేదన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.04 లక్షలు ఖర్చు చేసి పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం : తాడ్కోల్ సొసైటీ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రి పోచారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత విద్యుత్తు అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే ప్రభుత్వ ఆశయమన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల విస్తీర్ణం విద్యుత్తు మోటార్లపై ఆధారపడి ఉందన్నారు. రైతులు అప్పుల పాలు కాకుండా వచ్చే సంవత్సరం నుంచి పంట పెట్టుబడులకు ఎకరానికి రూ. 8 వేలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, ఏఎంసీ ఛైర్మన్ సురేష్, సర్పంచి గంగారాం, గోపాల్‌రెడ్డి, భూషణ్‌రెడ్డి, అంజిరెడ్డి, ఎజాజ్, జంగం గంగాధర్, బాబా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బోధన్

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోధన్, న్యూస్‌టుడే: మండలంలోని హున్సా గ్రామం నుంచి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని గ్రామీణ ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మంజీరా నది నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక నింపుకొని వస్తున్న ట్రాక్టర్ పట్టుబడిందన్నారు. వాహనాన్ని ఠాణాకు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

ఐదుగురికి వీఆర్వోలుగా పదోన్నతి

ఎడపల్లి,న్యూస్‌టుడే: మండల కేంద్రం, కుర్నాపల్లికి చెందిన ఐదుగురు వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐదుగురిలో ఇద్దరిని బోధన్ మండలం, నవీపేట, భీమ్‌గల్, కామారెడ్డి జిల్లాకు ఒకరు చొప్పున వీఆర్వో పదోన్నతిపై స్థాన చలనం కల్పించారు. వీరు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.

నీలా శివారులో..

నీలా(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని నీలా శివారులో బుధవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఏఎస్సై రఫీయొద్దీన్ తెలిపారు. గ్రామానికి చెందిన ఖలీం అనే వ్యక్తి ఎటువంటి అనుమతి లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసి భూగర్భవనరులశాఖ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

పందుల దాడిలో ఇద్దరికి తీవ్ర గాయాలు

జానకంపేట(ఎడపల్లి), న్యూస్‌టుడే: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో బుధవారం పందులు దాడులు చేసిన ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన నీలం చిన్నలక్ష్మి, కమ్మరి శారదలపై పందులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. క్షతగాత్రులకు స్థానికంగా వైద్యం అందించారు. గ్రామంలో పందుల సంచారం అధికమైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ విషయాన్ని పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వాపోతున్నారు.

తులసీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత తరగతులు



పాఠశాలలో ప్రత్యేక తరగతి నిర్వహణ

రాజీవ్‌నగర్‌తాండా(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రాజీవ్‌నగర్‌తండాలో తులసీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ప్రత్యేక తరగతుల(ట్యూషన్)ను బుధవారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు పాఠశాల ముగిసిన తరువాత సాయంత్రం గంటపాటు ఉచితంగా ట్యూషన్ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ట్రస్టు వ్యవస్థాపకుడు గంగాధర్ పేర్కొన్నారు. ఇద్దరు విద్యా వలంటీర్లను నియమించి పేద విద్యార్థులకు చదువు చెప్పడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీవీలు సర్దార్, సక్రు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అక్కినేని యువజన సంఘం ప్రతినిధులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె సేవలను కొనియాడారు. ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో ఇద్దరు మహిళా ఉపాధ్యాయినులను సత్కరించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ చక్రపాణి, స్వేరోస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు లింబూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి సంజీవ్, కార్యనిర్వాహక కార్యదర్శి పాండు పాల్గొన్నారు. అక్కినేని యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాసా విద్యానికేతన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. టీ-మాస్ ఆధ్వర్యంలో ఉర్దూఘర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో లలితకుమారి పాల్గొన్నారు. బీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బోధన్ సమీకృత బాలికల వసతిగృహంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పది మంది మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్, ఎంఈవో శాంతకుమారి, ఇందూరు విద్యా సంస్థల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు సంజీవ్‌కుమార్, కార్యదర్శి మోబీలాల్ తదితరులు పాల్గొన్నారు.

నాళేశ్వర్(నవీపేట గ్రామీణం): మండలం నాళేశ్వర్, నవీపేటలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రధానోపాధ్యాయులు సచ్చిదానంద్, లక్ష్మణ్‌గౌడ్, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మగ్గరి హన్మాండ్లు, సర్పంచి నర్సింగ్‌రావు, లక్ష్మణ్, ముత్యం, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: సావిత్రిబాయి పూలే స్త్రీ జాతికే ఆదర్శమని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం నాయకులు సావిత్రి, అధికార ప్రతినిధి డల్లా సురేష్ పేర్కొన్నారు. ఎడపల్లి మండల శివారులోని బాలికల గురుకులంలో బుధవారం జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు సాయిలు, రాజశేఖర్, లక్ష్మణ్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: ఆచన్‌పల్లిలోని సెయింట్ థామస్ డీఈడీ కళాశాలలో సావిత్రిబాపూలే జయంతి సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్‌రోడే ప్రసంగించారు. బ్రిటీష్ విద్యకు వ్యతిరేకంగా భారత సంస్కృతితో కూడిన విద్యాభివృద్ధికి ఆమె కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సీనియర్ అధ్యాపకురాలు నాగజ్యోతిని విద్యార్థులు సన్మానించారు. అధ్యాపకులు నరేందర్, చాంద్‌పాషా, శ్రీనివాస్, ఉస్మాన్, ఖాజా ఛాత్రోపాధ్యాయినులు ఉన్నారు.



ఎస్సీ బాలుర గురుకులంలో



నాళేశ్వర్ పాఠశాలలో



డీఈడీ కళాశాల బోధకురాలు నాగజ్యోతికి సన్మానం



పండ్లు పంపిణీ చేస్తున్న బీసీ మోర్చా కార్యకర్తలు



నవీపేటలో..



నివాళులర్పిస్తున్న విద్యార్థినులు, నాయకులు

తవ్వి వదిలేశారు.. ఇబ్బందులు తెచ్చారు



నిరసన తెలుపుతున్న స్థానికులు

నెహ్రూనగర్(ఎడపల్లి), న్యూస్‌టుడే: ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో మిషన్ భగీరథ పథకం నీటి గొట్టాల కోసం తవ్వకాలు చేపట్టడంతో గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి గొట్టాలు ధ్వంసమయ్యాయి. దీంతో గత పది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని నీటి సరఫరా ట్యాంకుకు అనుసంధానంగా ఉన్న నీటి గొట్టాలు మిషన్ భగీరథ పనుల కారణంగా దెబ్బతిని ధ్వంసమయ్యాయి. దీంతో నీరు కాస్త ఎక్కడికక్కడ లీకేజీ కావడంతో ట్యాంకులోకి చేరక నీటి కష్టాలు ప్రారంభయ్యాయి. గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తమకు నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మిషన్ భగీరథ నీటి గొట్టాల కోసం తవ్విన గుంతను పూడ్చి ధ్వంసమైన గొట్టాలకు మరమ్మతులు చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

సాలంపాడ్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ సూచించారు. బుధవారం మండలంలోని సాలంపాడ్‌లో శీతాకాల జాతీయసేవా(ఎన్ఎస్ఎస్) శిబిరాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులకు పనిపట్ల గౌరవం, సేవ చేయాలనే ఆలోచన వస్తుందన్నారు. వారం రోజుల పాటు గ్రామంలో నిర్వహించే శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్యక్రమ అధికారి వెంకటేశ్వర్లు, పెద్దారెడ్డి పాల్గొన్నారు.



మొక్కల వద్ద గడ్డిని తొలగించి శుభ్రం చేస్తున్న విద్యార్థులు

విధుల పట్ల అలసత్వం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ రాధాకృష్ణ

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు విధుల పట్ల అలసత్వం వహించవద్దని పంచాయతీరాజ్‌శాఖ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణ సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉపాధి హామీ క్షేత్రసహాయకులతో సమావేశం నిర్వహించారు. హరితహారంలో నాటిన మొక్కలకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాలలో వంటగదుల నిర్మాణాలు, డంపింగ్ యార్డులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ఎంపీడీవో రమాదేవి, ఏపీవో సురేష్ పాల్గొన్నారు.

పల్లె కబుర్లు

ఎరాజ్‌పల్లి(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఎరాజ్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య, ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్‌శాఖల ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ఆరోగ్య పోషణ దినం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు మంచి బలవర్ధకమైన ఆహారం తీసుకుని ఆరోగ్యసూత్రాలను పాటించాలని ఆరోగ్య పర్యవేక్షకుడు కరిపె రవీందర్ అవగాహన కల్పించారు.

కొప్పర్గ(బోధన్ గ్రామీణం): మండలంలోని కొప్పర్గ, పెంటాఖుర్దు, మినార్‌పల్లి, కొప్పర్తి, పెగడాపల్లి, తగ్గెల్లి, మందర్న గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

నేడు బాధ్యతలు స్వీకరించనున్న కొత్త అధికారి

బోధన్, న్యూస్‌టుడే: బోధన్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన ఐఏఎస్ అనురాగ్ జయంతి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన్ను తీసుకురావడానికి రెవెన్యూ అధికారులు హైదరాబాద్‌కు కారు పంపారు. బస చేయడానికి నీటిపారుదలశాఖ అతిథిగృహాన్ని సిద్ధం చేసి సిబ్బందిని అందుబాటులో పెట్టారు. కాగా బదిలీపై వెళుతున్న సిక్తాపట్నాయక్‌కు వీడ్కోలు సభను డివిజన్ రెవెన్యూ అధికారులు గురువారం ఉదయం ఏర్పాటు చేశారు. కొత్త సబ్ కలెక్టర్ రాగానే ఆయనకు ఛార్జి అప్పగించి ఆమె రాజధానికి ప్రయాణమవుతారు.

బోధన్

యువతి ఆత్మహత్యాయత్నం

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన చిన్నోల్ల సమత(19) మంగళవారం ఉదయం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్సై టాటాబాబు తెలిపారు. సమత మానసికస్థితి బాగా లేకపోవడంతో కిరోసిన్ ఒంటిపై పోసుకుని నిప్పంటించుకుందన్నారు. గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు మంటలను ఆర్పి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎడపల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శాంతియుతంగా దీక్షలు చేపడితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిందన్నారు. వెంటనే అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లతకు అందజేశారు. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి డల్లాసురేష్, సాయిలు, రాజశేఖర్, అబ్బయ్య, పాండు, నాగరాజు పాల్గొన్నారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవీపేట గ్రామీణం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట నాయకులు బుధవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మానికోల్ల గంగాధర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండు చేశారు. దీక్షలో రాజేశ్వర్, లక్ష్మణ్, జీవన్, శేఖర్, రాజు, ఆనంద్, వజ్రమ్మ పాల్గొన్నారు. దీక్షకు చిందు కళాకారులు సాయన్న, గంగాధర్, పరుశురాం, రాములు మద్దతు తెలిపారు.

బోధన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగ సామాజిక వర్గంపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం వారు తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం అందించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపవాస దీక్షలు చేస్తున్న మందకృష్ణను అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. నాయకులు తిమ్మప్ప, గంగాధర్, శంకర్, అబ్బయ్య, నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

తాగునీటి, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యమివ్వాలి

నీలా,తాడ్‌బిలోలి(రెంజల్), న్యూస్‌టుడే: తాగునీటి, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యమివ్వాలని ప్రజలు తీర్మానించారు. మండలంలోని నీలా, తాడ్‌బిలోలి గ్రామాల్లో బుధవారం సర్పంచులు సుభాష్, తెలంగాణ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రజలు పలు తీర్మానాలు చేశారు. ఆయాశాఖలకు సంబంధించి సమస్యలు లేవనెత్తగా సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని తీర్మానించారు. పారిశుద్ధ్య పనులతో పాటు తాగునీటి, మురుగుకాల్వల నిర్మాణాలను పంచాయతీ నిధులు వెచ్చించాలని కోరారు. మరుగుదొడ్లను వినియోగించుకొని స్వచ్ఛభారత్‌కు పునాదులు వేయాలని కార్యదర్శులు శివచరణ్, రఘురాం కోరారు. సమావేశంలో మౌలానా, సాయారెడ్డి, రాజేశ్వర్, అక్తర్, గంగాకిషన్ తదితరులు ఉన్నారు.



నీలా గ్రామసభకు హాజరైన ప్రజలు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

పెగడాపల్లి, ఖాజాపూర్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని మూడు గ్రామాల్లోని బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం వారికి పంపిణీ చేశారు. పెగడాపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్‌కు రూ.54 వేలు, ఖాజాపూర్‌కు చెందిన భీంరావుకు రూ.60 వేలు, పెంటాఖుర్దుకు చెందిన వెంకటేశ్వర్లుకు రూ.16 వేల చొప్పున మంజూరు కావడంతో తెరాస మండలాధ్యక్షుడు సంజీవ్‌కుమార్ బాధితులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో సర్పంచి భాగిర్తబాయి, ఏఎంసీ డైరెక్టర్ రాజు, నాయకులు నారాయణరెడ్డి, రామయ్య, పాషా, కమలాకర్, చిత్రపు గంగాధర్ పాల్గొన్నారు.

తాడ్‌బిలోలి(రెంజల్): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామానికి చెందిన బాధితుడు లక్ష్మారెడ్డికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును బుధవారం సర్పంచి తెలంగాణ శంకర్ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మారెడ్డి మెరుగైన వైద్యసేవలు పొందేందుకు సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.30 వేల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి షేక్అన్వర్, నాయకులు సాయారెడ్డి, మౌలానా, లింగారెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న తెరాస మండలాధ్యక్షుడు



బాధితుడికి చెక్కు అందిస్తున్న సర్పంచి శంకర్

కదంబ కార్యక్రమంలో నవీపేట విద్యార్థులు



ఆకాశవాణి కేంద్రంలో విద్యార్థులతో ఉపాధ్యాయుడు ప్రసాద్

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఆకాశవాణి కేంద్రానికి నవీపేటలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం తరలివెళ్లారు. కేంద్రంలోని నిర్వహించిన కదంబ కార్యక్రమంలో 'స్వచ్ఛ డిజిటల్ భారత్' నాటిక, పొడుపు కథలు, పాటలను ఆలపించగా నిర్వాహకులు రికార్డు చేశారని పాఠశాల తెలుగు పండితుడు ఘంట్యాల ప్రసాద్ తెలిపారు. కదంబ కార్యక్రమంలో 14 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన వివరించారు. చక్కగా ప్రతిభకనబర్చిన కళాకారులను కేంద్రం అధికారులు అభినందించారన్నారు. విద్యార్థులు పాల్గొన్న కదంబ కార్యక్రమం త్వరలో ఆకాశవాణి నిజామాబాద్ కేంద్రంలో ప్రసారం కానున్నట్లు ఉపాధ్యాయుడు పేర్కొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సన్నద్ధమవుదాం

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 8న స్వచ్ఛ సర్వేక్షణ్ తనిఖీ బృందాలు పట్టణంలో పర్యటించనున్నాయని మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ తెలిపారు. బల్దియా సమావేశ మందిరంలో బుధవారం మెప్మా ఆర్పీలతో అవగాహన సమావేశం నిర్వహించారు. వార్డుల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా భద్రపరచి పారిశుద్ధ్య కార్మికులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కూడళ్ల వద్ద చెత్త వేయకుండా చూడాలన్నారు. ఇంటింటికి నిర్మించిన మరుగుదొడ్లు వినియోగించుకునేలా పర్యవేక్షించాలని సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా మార్చడానికి కృషి చేయాలన్నారు. బోధన్ పట్టణాన్ని చెత్త రహిత ప్రాంతంగా మారుద్దామని పేర్కొన్నారు. సర్వే బృందాలు వచ్చే నాటికి ప్రమాణాలకు అనుగుణంగా పట్టణాన్ని సిద్ధం చేద్దామని సూచించారు. సమావేశంలో డీఈ శివానందం, మెప్మా టీఎంసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

వైద్య సిబ్బంది పనితీరుపై అసంతృప్తి

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వైద్యుల పనితీరుపై జిల్లా వైద్యాధికారి వెంకట్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది తీరు మార్చుకోని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని మందలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని సూచించారు. అనంతరం జానకంపేట ఉప ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ సైతం రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం పట్ల జిల్లా వైద్యాధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు.



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

రెంజల్: రెంజల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి వెంకట్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇక్కడి ఆరోగ్యకేంద్రంలో కొనసాగుతున్న శస్త్రచికిత్సల గదుల మరమ్మతు పనులను పరిశీలించారు. అనంతరం రోజువారీ రోగుల నమోదు వివరాల రిజిష్టర్లను, మందుల నిల్వలను పరిశీలించారు. రోగుల వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమయంలో వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యకేంద్రంలో ప్రసవాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటరమణ, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు అబ్బన్న తదితరులు

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘానికి చెందిన నూతన సంవత్సర కాలమానిని సంఘం అధ్యక్షుడు న్యాలకంటి అబ్బన్న బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు నర్సింలుయాదవ్, డైరెక్టర్లు భీంరావ్, జిలానీ, కార్యదర్శి నరేశ్, మహేశ్, చక్రధర్, సత్యనారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని ఎంఈవో శాంతకుమారి బుధవారం ఆవిష్కరించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరింపజేశారు. రాష్ట్ర నాయకుడు కర్నె శంకర్, జిల్లా నాయకులు శివాజీ, నరోత్తం, మండల అధ్యక్ష, కార్యదర్శులు సాయాగౌడ్, బ్రహ్మం, ప్రతినిధులు శంకర్, కృష్ణారెడ్డి, రమేష్, సంజీవ్, వెంకటరత్నం, నగేష్ పాల్గొన్నారు.

వృద్ధురాలి నేత్రదానం

మట్టయ్యఫారం(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: నవీపేట మండలం నాగేపూర్ పరిధిలోని మట్టయ్యఫారానికి చెందిన వాకలపూడి భామమణి(86) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆమె కోరిక మేరకు మరణానంతరం నేత్రాలను దానం చేసినట్లు కొడుకులు కృష్ణారావు, శ్రీనివాస్‌రావు, కాశీవిశ్వేరరావు తెలిపారు. భామమణి నేత్రాలను లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి కంటి ఆస్పత్రి వైద్యుల సహాయంతో సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి పంపినట్లు లయన్స్‌క్లబ్ ఎడపల్లి జిల్లా కోఆర్డినేటర్ సూర్యనారాయణ తెలిపారు.

జేఆర్‌ఎఫ్‌కు ఎంపికవడం అభినందనీయం

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: నెట్‌లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపికవడం అభినందనీయమని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవిపటేల్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన సాయికిరణ్ నెట్ ఫలితాల్లో కామర్స్‌లో జేఆర్‌ఎఫ్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల యాజమాన్యం అభినందించింది. డిగ్రీలో ఉన్నప్పుడే నెట్‌లో అర్హత కోసం బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ సాయారెడ్డి, క్రాంతికుమార్, అశోక్ పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

గొప్ప త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే

శివాజీనగర్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే గొప్ప త్యాగమూర్తి అని, స్త్రీ విద్యను వ్యతిరేకించే రోజుల్లో స్త్రీలకు విద్యాభ్యాసం చేశారని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జహాన్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుల వ్యవస్థను ప్రతిఘటించి అణగారిన వర్గాల ప్రజల కోసం ఆమె పోరాడారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, గంగాధర్, లక్ష్మి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.


విగ్రహం దగ్గర నివాళుల అర్పిస్తున్న యూనియన్ నాయకులు

ఈ నెల 6న దిల్లీ బృందం పర్యటన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరానికి ఈ నెల 6వ తేదీన దిల్లీ నుంచి ఓడీఎఫ్ బృందం సభ్యులు వస్తున్నారు. ఆ రోజున వారు నగరంలోని పబ్లిక్ మూత్రశాలతో పాటు ప్రజలు నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి మంచి ర్యాంకు సాధించేందుకు నగర పాలక సంస్థ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే బృందం కంటే ముందుగానే ఓడీఎఫ్ బృందం రానుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో 15 పబ్లిక్ మూత్రశాలల నిర్మాణంతో పాటు 2,500 వరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. బృందం సభ్యులు వచ్చి వాటి పనితీరును చూస్తారు. బస్టాండు, రైల్వేస్టేషన్‌తో పాటు ప్రధాన ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో మల మూత్ర విసర్జన చేయకుండా అధికారులు చేపట్టిన చర్యలను వారు పరిశీలిస్తారు. మొత్తానికి వీటన్నింటికి 110 మార్కులు ఉంటాయి. ఈ మార్కులు స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీకి ఉపయోగపడనున్నాయి. అనుకున్న మేరకు మార్కులు వచ్చేందుకు వీలుగానే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే పబ్లిక్ మూత్రశాలల నిర్వాహకులతో మాట్లాడి శుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ బృందం వచ్చిన తరువాతే నగరాన్ని బహిరంగ మల విసర్జన రహిత నగరంగా ప్రకటించనున్నారు.

32 మూత్రశాలల నిర్మాణానికి ప్రతిపాదనలు

కాలనీల్లో పబ్లిక్ మూత్రశాలల నిర్మాణం చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఏ ప్రాంతంలో అయితే మరగుదొడ్లు అవసరం ఉంటాయో గుర్తించి మొత్తం 32 వరకు నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. దీనికి గాను రూ.3 కోట్ల వరకు నిధుల అంచనాలు వేశారు. నగర పాలక సంస్థ వారు మూత్రశాలలను నిర్మించి వాటి నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారు. ఇలా చేయడం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

నేటి నుంచి చిత్రలేఖన పోటీలు

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: నీటిని అత్యంత జాగ్రత్తగా వాడండి, మన భావితరాలను రక్షించండి అనే అంశంపై ఈ నెల 4 నుంచి 10 తేదీ వరకు చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని జిల్లాలోని మండల విద్యాశాధికారులకు, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ పోటీల్లో 6, 7, 8వ తరగతుల విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. పాల్గొనే విద్యార్థులకు ఆధార్‌కార్డు తప్పనిసరి అని సూచించారు. పోటీలకు కేవలం రెండు గంటలు సమయం కేటాయించాలన్నారు. ఏ3, ఏ4 కొలతలో ఉన్న కాగితంలో రంగుల పెన్సిళ్లు, నీటి రంగులను ఉపయోగించి చిత్రలేఖనం చేయాలని పేర్కొన్నారు. చిత్రలేఖనం వేసిన కాగితం వెనుక భాగంలో విద్యార్థి పేరు, క్రమసంఖ్య, పాఠశాల పేరు, తల్లిదండ్రుల పేర్లు, చరవాణి సంఖ్య రాయాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి మొదటి మూడు ఉత్తమ చిత్రలేఖనాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంపిక చేసి, వాటితో పాటు పాల్గొన్న మిగిలిన విద్యార్థుల పేర్లు, తరగతితో కూడిన పట్టిని తయారు చేసి కింది చిరునామాకు ఈ నెల 11వ తేదీలోపు పంపాలన్నారు. మరింత సమాచారం కోసం www.cgwb.gov.in లో చూడాలన్నారు.

పంపించాల్సిన చిరునామా: సహ ప్రాంతీయ సంచాలకులు, కేంద్రీయ భూగర్భజల బోర్డు, జలవనరుల మంత్రిత్వశాఖ, దక్షిణక్షేత్రం, జీఎస్ఐ పోస్టు, బండ్లగూడ, హైదరాబాద్-500068.



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

రూ. 2 వేల పింఛన్ మంజూరు చేయాలి

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: డప్పు కొట్టుకొని బతికే వారికి రూ. 2 వేల పింఛన్ మంజూరు చేయాలని డిమాండు చేస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకొని కొద్దిసేపు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, సురేష్, రవి, సరిత, యాదయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీడీ ప్యాకర్లు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీడీ ప్యాకర్లు, బట్టి కార్మికులు, చాటన్ కార్మికులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ..కార్మికులందరికి నెలకు రూ. వెయ్యి వరకు జీవన భృతి అందించాలన్నారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచాలన్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలు నూర్జాహాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గుత్ప ఎత్తిపోతల విస్తరణ పనుల పునఃప్రారంభానికి ఉత్తర్వులు

ఆర్మూర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్ సభలో ఇచ్చినటువంటి గుత్ప ఎత్తిపోతల పథకం విస్తరణ పనులపై నెలకొన్న అడ్డంకులు తొలగిపోయాయి. పథకాన్ని విస్తరించి గుత్ప ఎత్తిపోతల కాల్వల్లో గుత్ప, రాంచంద్రాపల్లి, మునిపల్లి వద్ద ఎత్తిపోతల యంత్రాలు ఏర్పాటు చేసి జక్రాన్‌పల్లి, మాక్లూర్, ఆర్మూర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు సాగునీరందించే పనులను పునఃప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 13 గ్రామాల పరిధిలోని 32 చెరువులకు, 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే కార్యక్రమం కొలిక్కివచ్చిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. నిలిపివేసిన పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు అంగీకారం వ్యక్తం చేశారని, ఇందుకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. పనులు పునః ప్రారంభించడానికి ఉత్తర్వులు జారీ కావడంపై ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నిజామాబాద్ ఎమ్మార్సీలో ముగిసిన విచారణ

నిజామాబాద్ విద్యావిభాగం, కంఠేశ్వర్, న్యూస్‌టుడే: నిజామాబాద్ మండల విద్యావనరుల కేంద్రంలో అక్రమాల ఆరోపణలపై ఐదు రోజులుగా కొనసాగిన విచారణ బుధవారం ముగిసింది. విచారణలో పలు అక్రమాలు బయటపడినట్లు తెలిసింది. నిజామాబాద్ గ్రామీణం, మోపాల్ మండలాల్లో 65 పాఠశాలలు, 183 మంది ఉపాధ్యాయులున్నారు. అలాగే నిజామాబాద్ దక్షిణం, ఉత్తర మండలాల్లో 40 పాఠశాలలు, 132 మంది ఉపాధ్యాయులున్నారు. అయితే జిల్లాలో ఎక్కువ శాతం ఆర్జిత సెలవులను (ఈఎల్స్), సస్పెన్షన్‌కు గురైన వారు ఇంక్రిమెంట్లను తీసుకోవడం, అనుమతులు లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లినా వేతనాలు ఇవ్వడం తదితర ఆరోపణలపై ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ చేపట్టారు. అయితే ఇందులో గ్రామీణ పరిధిలోని ముగ్గురు, అర్బన్‌లో సుమారు పది మంది అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని సమాచారం. పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు తదితర పనుల్లోను ఆర్జిత సెలవులను దుర్వినియోగం చేసినట్లు రుజువైంది. 2012లో ఎమ్మార్సీ వ్యవస్థ రద్దయిన తర్వాత ఉపాధ్యాయులు చేరారు. అప్పటి నుంచే అక్రమాలు ఎక్కువగా జరిగాయని తేలింది. ముఖ్యంగా ట్రెజరీ బుక్ ఆఫ్ రికార్డుల్లో(టీబీఆర్) ఉన్న వివరాలను పరిశీలించారు. కొన్ని పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులకు ఈఎల్స్ ఇస్తే మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఆరు సంవత్సరాలుగా ఈఎల్స్ ఇస్తున్నట్లు తెలిసింది. ఇంటింటి సర్వేలు, ఎల్ఈటీ శిక్షణ, పల్స్‌పోలియో, ఎన్నికల విధులు, వేసవిలో ఎలాంటి పనులు చేశారనే వాటిపై ఇంకా స్పష్టత రావాల్సింది. విచారణలో బయటపడ్డ పూర్తి నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి సమర్పించారు.

పరమాత్ముని తత్వమే గొప్పది

నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈ సృష్టిలో అన్నిప్రాణులను పరిరక్షించే పరమాత్ముని తత్వమే గొప్పదని పండితులు శ్యాంసుందరాచార్యులు పేర్కొన్నారు. ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం జిల్లాకేంద్రంలోని జెండాబాలాజీ ఆలయంలో పుష్పాభిషేకాలు, అర్చనలు, మంగళహారతులతో కొలిచారు. ఈ సందర్భంగా పండితులు తిరుప్పావై పాశురములపై ప్రవచించారు. భక్తిచైతన్యంతో మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. రంగనాయకున్ని భక్తితో కొలిచిన గోదాదేవి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజశర్మ, ఆలయ సమితి ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విష్ణుసహస్ర నామ పారాయణ భక్తులు పాల్గొన్నారు.

ఈనాడు సినిమాలు

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: ఒక్క క్షణం : 10.40,
ఎంసిఏ 1.30, 4.20, 7.15, 10.10 (రాత్రి)

స్క్రీన్2: టైగర్ జిందాహై(హిందీ) 10.30, 1.30, 7.30
ఒక్క క్షణం 4.30, 10.30 (రాత్రి)

స్క్రీన్3: 2 కంట్రీస్ 10.45, 4.30
హలో 1.50, 7.40, 10.20 (రాత్రి)

నటరాజ్ (ఏసియన్ ముక్తా) – హలో
11:00, 2:00 6:00, 9:00 (రాత్రి)

విజయ్ – ఎంసీఏ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

లలితామహల్ – జవాన్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

అశోక్ – 2 కంట్రీస్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

దేవి - సప్తగిరి ఎల్ఎల్‌బీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

శ్రీదేవి – టైగర్ జిందాహై (హిందీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

పాఠశాల భవనంపై నుంచి దూకిన బాలిక

■ ఇంటికి వెళ్లేందుకు సెలవు ఇవ్వలేదని అఘాయిత్యం ■ తీవ్రగాయాలతో ఆస్పత్రిపాలు


శ్వేత(పాతచిత్రం)

రెంజల్, న్యూస్‌టుడే: ఇంటికి వెళ్లేందుకు సెలవు ఇవ్వకపోవడంతో ఆందోళనకు గురైంది.. ఎలాగైనా పాఠశాల నుంచి పారిపోవాలని నిర్ణయించుకుంది. ఉదయాన్నే పాఠశాల భవనంపైకి ఎక్కి అనాలోచితంగా బయటకు దూకి తీవ్ర గాయాలపాలైంది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామానికి చెందిన శ్వేత(12) గత అక్టోబరులో ఈ పాఠశాలలో ఏడో తరగతిలో చేరింది. కిందటి నెల క్రిస్మస్ పండగ సెలవులకు ఇంటికి వెళ్లిన బాలికను సెలవులనంతరం 29న తల్లిదండ్రులు పగడయ్య-పుష్ప తిరిగి పాఠశాలలో అప్పగించారు. నూతన సంవత్సరం వేడుకలకు మరోసారి ఇంటికి వెళ్లేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమతను అడగగా సంక్రాంతి సెలవులు సమీపిస్తున్నాయని ఆమె అనుమతివ్వలేదు. ఈ క్రమంలో బాలిక బుధవారం ఉదయం అందరూ అల్పాహారం తింటుండగా పాఠశాల రెండో అంతస్తులోని వసతిగృహంపైకి ఎక్కింది. బయటకు దూకి పారిపోయేందుకు ప్రయత్నించి గాయాలపాలైంది. గమనించిన సిబ్బంది బాలికను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అప్పటికే ఆరోగ్య కేంద్రం తనిఖీకి వచ్చిన జిల్లా వైద్యాధికారి వెంకట్ మెరుగైన చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాలిక కాళ్లు విరగడంతోపాటు ఇతర శరీర భాగాలు దెబ్బతిన్నట్లు నిర్ధరించిన జిల్లా వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలాన్ని గ్రామీణ సీఐ గోవర్ధనగిరి, ఎస్సై టాటాబాబు పరిశీలించారు.

గతంలోనూ ఇదే తరహా

ఇదే పాఠశాలలో 2013లో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. రెంజల్ మండలం నీలా గ్రామానికి చెందిన సావిత్రి(ప్రస్తుతం ఇదే పాఠశాలలో పదో తరగతి చదువుతోంది) అనే బాలిక ఇలాగే భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. అప్పట్లో ఆరో తరగతి చదువుతున్న బాలిక పరిస్థితిని గమనించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయడంతో బతికి బయటపడింది.

ఇంటికి పంపకపోవడంతోనే

- మమత, ప్రధానోపాధ్యాయురాలు

క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లి వచ్చిన శ్వేత మూడు రోజులకే సెలవు అడిగింది. 10 రోజుల్లో సంక్రాంతి సెలవులు సమీపిస్తున్నందున అనుమతి ఇవ్వలేదు. ఇంతలో ఈ అఘాయిత్యానికి ఒడిగట్టింది. బాలికకు మెరుగైన చికిత్స అందిస్తాం.


రెంజల్ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందిస్తున్న వైద్యసిబ్బంది


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ గోవర్ధనగిరి తదితరులు

డీజీపీ ఆదేశాలను పక్కాగా అమలు చేయాలి

సెట్ కాన్ఫరెన్సులో సీపీ

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణలో భాగంగా డీజీపీ జారీ చేసిన ఆదేశాలను అధికారులందరు పక్కాగా అమలు చేయాలని సీపీ కార్తికేయ ఆదేశించారు. బుధవారం కమిషనరేట్‌లోని ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో ఆయన సెట్ కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజీపీ మహేందర్‌రెడ్డి కమిషనరేట్‌లో ఎప్పుడైనా పర్యటించే అవకాశాలున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్త ఏడాదిలో నేరాల నియంత్రణ కోసం ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు పని చేయాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు గొడవలు, అల్లర్లకు తావులేకుండా పని చేయలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని, ఎలాంటి సమస్య వచ్చినా తప్పనిరిగా ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచాలని సూచించారు.

దళిత సంఘాల నిరసన


పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మేయర్ శీలా బావ్‌రే


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రైవేట్ వైద్యులు

నాందేడ్, న్యూస్‌టుడే: భీమా కొరేగావ్‌లో, పుణెలో జరిగిన దాడులను నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. బుధవారం రాష్ట్ర బంద్ ను నగరంలో ప్రశాంతంగా నిర్వహించారు. మంగళవారం రా త్రి ఏడు బస్సులపై రాళ్లురువ్వడంతో అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న వాహనంపై రాళ్లువిసిరారు. వాహనం అద్దాలు పగిలి పోయాయి. పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులు, కార్యాలయాలు, దుకాణాలు పూర్తిగా మూసి వేసి సంపూర్ణ బంద్‌ను పాటించారు.

అనాథ బాలికలకు క్రీడాపోటీలు

నాందేడ్, న్యూస్‌టుడే: మహిళా, బాలికల అభివృద్ధి సంస్థ ఔరంగాబాద్ ఆధ్వర్యంలో అనాథ బాలికలకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. అందులో నాందేడ్‌లోని సుమన్ అనాథ బాలికల పాఠశాలకు చెందిన బాలికలు వంద మీటర్ల పరుగు పందెం, ఇతర ఆటల్లోనూ విజయం సాధించారు. ఈ క్రీడల్లో మరాఠ్వాడలోని ఎనిమిది జిల్లాలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. సుమన్ అనాథ ఆశ్రమానికి చెందిన కుమారి కాజల్ వంద మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించారు. ఖో ఖో, కబడ్డీ పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చారు. గెలుపొందిన విద్యార్థినులను వసతి గృహం యాజమాన్యం అభినందించారు.

13 టన్నుల పాలిథిన్ సంచులు స్వాధీనం

నాందేడ్, న్యూస్‌టుడే: నగరంలో పాలిథిన్ వాడకాన్ని తగ్గించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బంది రెండు రోజుల్లో 13 టన్నుల పాలిథిన్ సంచులను స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేక అధికారి సంజయ్ జాదవ్ తెలిపారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో జనవరి1 నుంచి పాలిథిన్ సంచుల నియంత్రణకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 1వరకు 50 మైక్రాన్ కంటే అధిక మోతాదు ఉన్న పాలిథిన్ విక్రయాలకు అనుమతి ఇవ్వనున్నారు. నిషేధించిన వాటిని విక్రయిస్తున్న దుకాణ యజమానులపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రైవేట్ వైద్యుల ఆందోళన

నాందేడ్, న్యూస్‌టుడే: వైద్య విద్యాలయం విధానాలకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మెడికల్ విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వైద్యశాలలను మూసివేసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరిచే విధానాలు ప్రైవేట్ వైద్యులు, విద్యాలయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని సంఘాల ప్రతినిధులు దీపక్ పాటిల్, స్మితా టేంగ్‌సే తెలిపారు.

పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని నిర్మించాలి

నాందేడ్, న్యూస్‌టుడే: జిల్లాలో హత్యలతో పాటు నేరాలు అధికమవుతున్నాయని వాటి నియంత్రణకు పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పట్టణ ట్రాఫిక్ శాఖను ప్రారంభించాలని భాజపా నాయకుడు, అడ్వొకేట్ చైతన్య బాబు దేశ్‌ముఖ్ కోరారు. నాందేడ్ జిల్లా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉందని, రాష్ట్రంలో నాందేడ్ జిల్లాలోనే నేరాల శాతం ఎక్కువగా ఉందన్నారు. అత్యధికంగా ఠాణాలు ఈ జిల్లాలోనే ఉన్నాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాకు పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటుకు డిమాండ్ చేశామన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

నాందేడ్, న్యూస్‌టుడే: సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం ఐటీఐలోని విగ్రహం వద్ద మేయర్ శీలా బావ్‌రేతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ పదాధికారులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల విద్యార్థులు నగరంలో ర్యాలీ నిర్వహించారు.

రిలీవ్ అయిన పదోన్నతి పొందిన ఎస్సైలు

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: ఇటీవల సీఐగా పదోన్నతి పొందిన కమిషనరేట్‌లోని ఏడుగురు ఎస్సైలు తమ విధుల నుంచి రిలీవ్ అయ్యారు. సీపీ కార్తికేయ మంగళవారం రాత్రి వీరికి రిలీవ్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనరేట్‌లోని నరేశ్, మధు, జగదీశ్, దామోదర్, చందర్ రాథోడ్, సురేశ్, నరేందర్ రెడ్డికి సీఐగా పదోన్నతులు వచ్చిన సంగతి తెలిసిందే. రిలీవ్ ఉత్తర్వులతో వీరంతా బుధవారం హైదరాబాద్ రీజియన్ ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేశారు. అయితే వీరి పదోన్నతులతో డిచ్‌పల్లి, నాలుగో ఠాణా, ధర్పల్లి ఠాణాల ఎస్‌హెచ్‌వో పోస్టులు ఖాళీ అయ్యాయి. ఈ స్థానాల్లో ఎవరికి పోస్టింగులు ఇస్తారనే విషయమై స్పష్టత లేదు. త్వరలోనే భర్తీ చేస్తారని సమాచారం.



తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా వ్యవసాయంలోనూ పనిచేస్తూ నృత్యంపై తనకున్న మక్కువే రాష్ట్ర స్థాయిలో రాణించేలా చేసింది. దీనిని ప్రాణంగా భావించిన ఆయన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నృత్యపోటీల్లో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో పాటల పోటీల్లో రాణిస్తున్నారు. ఆయనే ఎల్లారెడ్డికి చెందిన చక్రపాణి. లఘు చిత్రాలకు కొరియోగ్రాఫర్‌గా, దర్శకుడిగా రాణిస్తున్నారు. అన్నిరకాల నృత్యాల్లోనూ ప్రతిభను చూపుతున్నారు. చిన్నారులకు, విద్యార్థులకు, వికలాంగులకు ఉచితంగా నృత్యశిక్షణను అందిస్తున్నారు. కొరియోగ్రాఫర్‌గా.. పలు లఘు చిత్రాల్లో నటిస్తూ..పాటల పోటీల్లో ప్రథమంగా నిలుస్తూ.. అందరి మన్ననలను చూరగొంటున్నారు.

నృత్యంలో రారాజు

✪ రాష్ట్ర, జాతీయ స్థాయి పాటల పోటీల్లో రాణిస్తూ..
✪ విద్యార్థులకు ఉచితంగా శిక్షణనిస్తూ ✪ గ్రామీణ విద్యార్థి ప్రతిభ

ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే

ఎల్లారెడ్డికి చెందిన పోశెట్టి, స్వరూప సంతానం చక్రపాణి.. అతని తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తుంటారు. వారికి చేదోడు వాదోడుగా నిలిచేందుకు ప్రతి రోజు పాఠశాల సమయం అనంతరం పొలం పనులు చేస్తున్నారు. చక్రపాణి ప్రస్తుతం ఎంఏ తెలుగు విద్యను అభ్యసిస్తున్నారు. 2006లో నృత్యంలో పేరొందిన సిరాజ్ వద్ద శిక్షణలో చేరారు. నాటి నుంచి చిన్న చిన్న కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో, స్వాతంత్ర్య సంబరాల్లో నృత్య రీతుల్లో రాణిస్తున్నారు. చదువుల్లో, వ్యవసాయ పనుల్లో బిజీగా ఉంటూ రాత్రిపూట నృత్య సాధన చేసేవారు. మండల, జిల్లాస్థాయిలో వివిధ పాఠశాలల వార్షికోత్సవాల్లో ప్రదర్శనలు చేయడాన్ని ప్రారంభించారు. అదే క్రమంలో స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలకు విస్తరించారు. ఆంధ్రావాలా ఈటీవీ ఛానల్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. తెలుగు, హిందీ పాటల రిమిక్స్‌తో జానపదం, వెస్టర్న్ నృత్యాన్ని మిళితం చేయడంలో శిక్షణ పొందారు. మావోళ్లు మాయింటి కాడ.. మేమే ఇండియన్స్.. తదితర వైవిధ్య ప్రదర్శనలు ఇచ్చారు. నిజామాబాద్, హైదరాబాద్‌లలో జరిగిన నృత్య పోటీల్లో పాల్గొని.. అక్కడ కళాకారులు చేసిన ప్రదర్శనలు చూసి సొంతంగా కాంపోజ్ చేయడాన్ని ప్రారంభించారు. బీద విద్యార్థులకు నృత్య శిక్షణలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు చూపుతున్నారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దారులు, ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డిలతో అభినందనలు పొందారు.

నృత్య దర్శకుడిగా రాణించాలని: చక్రపాణి

నృత్య దర్శకుడిగా రాణించాలని ఉంది. నృత్య సంస్థను స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా నృత్య శిక్షణ ఇవ్వాలనే సంకల్పం ఉంది. అందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి. నృత్యశిక్షణకు కావల్సిన వసతులు కల్పించాలి. లఘుచిత్రాలు చేసి యువతలో మార్పు తీసుకువచ్చేలా కృషి చేస్తాను. నా మిత్ర బృందంతో నృత్య ప్రదర్శనలు ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉంది.



అధికారులతో పురస్కారం అందుకొంటూ..

ఇచ్చిన ప్రదర్శనలు.. అందుకున్న అవార్డులు..

- ☛ 2006 నుంచి ఎల్లారెడ్డిలో 6వ తరగతి నుంచి ప్రదర్శనలు ఇవ్వడాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య సంబరాల్లో ప్రథమంగా నృత్యప్రదర్శనలు ఇచ్చారు.
- ☛ 2006 సంవత్సరంలో ఈటీవీ నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్నారు. శివాజీ మాస్టర్ నుంచి ద్వితీయ బహుమతి అందుకున్నారు.
- ☛ 2008 ప్రభుత్వం నిర్వహించిన యువజన ఉత్సవాల్లో పాల్గొన్నారు.
- ☛ 2010లో మాతల్లి ఇందూర్ ఆల్బమ్‌లో నృత్యం చేశారు.
- ☛ 2014లో ఒడిశాలోని బరంపూరలో జరిగిన యూత్ ఫెస్టివల్‌లో జానపద పాటల పోటీల్లో పాల్గొన్నారు.
- ☛ 2014లో అనంతగిరి, సెల్ఫీభూతం లఘుచిత్రాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేశారు.
- ☛ 2015లో స్నేహం విలువపై తీసిన నింగినేల అనే లఘు చిత్రానికి దర్శకత్వం వహించారు.
- ☛ 2015లో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందారు.
- ☛ 2016 జిల్లా, రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో గెలుపొందగా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు.
- ☛ 2017లో రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో జానపద పాటల పోటీలో పాల్గొని బహుమతులను అందుకున్నారు.



విద్యార్థులతో కలిసి నృత్యం చేస్తున్న చక్రపాణి

చదరంగంలో కార్తీక్‌దే చెక్



పేరు: కదిరె కార్తీక్
తల్లిదండ్రులు: భాగ్యలక్ష్మి, హన్మంత్‌రెడ్డి
చదువు : పదో తరగతి
పాఠశాల: దోమకొండ బాలుర పాఠశాల
గ్రామం: దోమకొండ
క్రీడా ప్రతిభ: గత రెండేళ్ల నుంచి చదరంగంపై మక్కువ పెంచుకున్నారు. దృష్టి లోపంతో బాధపడుతున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు చెస్ బోర్డును కొనే వరకు పట్టుబట్టారు. గత రెండేళ్ల వరకు తానొక్కడే చెస్ ఆడేవారు. కాలనీలో, పాఠశాలలో సహచర విద్యార్థులతో సాధన చేసేవారు. ఆడిన ప్రతిసారి ఆయనదే విజయం. ఈ క్రమంలో ఆటలో మెలకువలు నేర్చుకుని మరింత సాధన చేసి తనదైన ముద్రను వేసుకున్నారు. ఎదుటి వారికి చెక్ పెట్టే వరకు వదలరు. ఈ సారి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. డిసెంబర్ 3న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియం, నవంబరు 30న ఎస్‌జీఎఫ్ దివ్యాంగుల చదరంగం పోటీల్లో సెమీఫైనల్ వరకు చేరి సత్తాచాటారు.

వైకల్యం మోకరిల్లింది

☛ ఆటల్లో మెరికలు ఈ దివ్యాంగులు ☛ సాధారణ విద్యార్థులతో సమానమైన ప్రతిభ

న్యూస్‌టుడే, దోమకొండ

వారంతా దివ్యాంగులు. ఒక్కొక్కరికి ఒక్కో అవిటితనం. అందరిదీ గ్రామీణ నేపథ్యమే. ఒకరికి మానసిక పరిస్థితి సరిగ్గా లేకుంటే.. మరొకరిది దృష్టిలోపం.. పోలియోతో వైకల్యం.. ఏమైతేనేం ఆటల్లో ముందుండాలనే వారి పట్టుదలకు వైకల్యం మోకరిల్లింది. ఇళ్లల్లో, పాఠశాలల్లో ఆటల్లో పట్టు సాధించి జిల్లా స్థాయిలో వివిధ క్రీడల్లో సత్తాచాటారు. కామారెడ్డిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో పాలనాధికారి సత్యనారాయణ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. వారే దోమకొండ, సంగమేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలు, భవిత దివ్యాంగుల విద్యాలయ విద్యార్థులు. ఎటువంటి శిక్షణ పొందకుండానే జిల్లా స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లారు. జిల్లా స్థాయి దివ్యాంగుల చెస్, ట్రైసైకిల్, షాట్‌పుట్, క్యారమ్స్ పోటీల్లో ఈ నలుగురు ప్రథమ బహుమతి గెలుచుకొని శభాష్ అనిపించుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించారు.




పోలియోను జయించిన నవిత



పేరు: మన్నె నవిత
తల్లిదండ్రులు: బాల్‌లక్ష్మి, శ్రీనివాస్
తరగతి: 7వ తరగతి
పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంగమేశ్వర్
గ్రామం: సంగమేశ్వర్
క్రీడా ప్రతిభ: పుట్టుకతోనే పోలియోతో బాధపడుతున్నా సాధారణ పిల్లలతో పోటీగా చురుకుగా ఉంటారు. చదువులోనూ మొదటి రెండు ర్యాంకుల్లోనే నిలుస్తారు. దివ్యాంగురాలైనా ఇతర విద్యార్థులతో సమానంగా సైకిల్ తొక్కుతారు. వేగంగా నడుపుతారు. ఇంటి నుంచి పాఠశాలకు నిత్యం సైకిల్‌పైనే వస్తున్న నవిత జిల్లా స్థాయి ట్రైసైకిల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగని ఆమె ఎక్కడా శిక్షణ పొందలేదు. పోలియో ఉన్నప్పటికీ కుంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు కదిలారు. ఎక్కడా తన లోపాన్ని బహిర్గతం కానీయకుండా అన్ని పనులు చేస్తారు. ఆటల్లో చురుగ్గా పాల్గొంటూ తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారు. పాఠశాలలో ఉపాధ్యాయులందరి మన్ననలు పొందుతారు.

షాట్‌ఫుట్‌లో 'ఆడి'తేరిన రమేశ్



పేరు: జోగిన రమేశ్
తల్లిదండ్రులు: లక్ష్మి, మల్లయ్య
తరగతి: 10వ తరగతి
పాఠశాల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంగమేశ్వర్
గ్రామం: సంగమేశ్వర్
క్రీడా ప్రతిభ: పుట్టుకతోనే రమేశ్‌కు పోలియో. సరిగ్గా నడవలేరు. రెండు పాదాలను పూర్తిగా నేలపై పెట్టలేరు. కానీ, అథ్లెటిక్స్ పోటీలంటే ఆయనకు ఎంతో ఇష్టం. పరుగు పందెం, షాట్‌ఫుట్ పోటీల్లో పాఠశాల పీఈటీ నవీన్ ద్వారా ప్రావీణ్యం సంపాదించారు. మెలకువలు నేర్చుకున్న రమేశ్ పరుగు పందెం, షాట్‌ఫుట్ రెండు విభాగాల్లో సాధారణ విద్యార్థులతో పోటీ పడేవారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి షాట్‌ఫుట్ పోటీల్లో ద్వితీయ స్థానం నిలిచారు. మరింత తర్ఫీదు అందిస్తే రాష్ట్ర స్థాయిలో సత్తాచాటే ప్రతిభ ఆయన సొంతం అనడంలో ఎలాంటి సందేహం లేదు.

స్ట్రైకర్ కోసం ఎదురు చూడాల్సిందే

పేరు: అనుమాల సాయితేజ
తల్లిదండ్రులు: లావణ్య, శ్రీనివాస్
తరగతి: 4వ తరగతి
పాఠశాల: భవిత దివ్యాంగుల విద్యాలయం
గ్రామం: దోమకొండ
క్రీడా ప్రతిభ: గత ఏడాది నుంచి క్యారమ్స్ ఆడుతున్నారు. వేసవిలో కొడుకు పరిస్థితిని గమనించి, ఊళ్లో ఎటూ తిరగకుండా ఉండేందుకు తండ్రి శ్రీనివాస్ సాయితేజకు క్యారమ్ బోర్డు కొనిచ్చారు. ఇంట్లోనే ఆడుతూ ఆటపై మక్కువను పెంచారు. తాత బాలయ్య, ఉమ్మడి కుటుంబంలోని పిల్లలు సాయితేజతో క్యారమ్స్ ఆడేవారు. ఈ క్రమంలో ఆయన ప్రతిభ వెలుగులోకి వచ్చింది. ఎదుటి వారికి స్ట్రైకర్ రాకుండా పాయింట్లు సాధించడంలో దిట్ట అయ్యారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్యారమ్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడ కూడా ప్రతిభ చాటారు.

ఆదర్శబాటలో..

పాఠశాల విద్యార్థులు ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేందుకు కొందరు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతుల పేరిట కృషి చేస్తుంటే మరికొందరు వారికి అన్ని విధాలా సహాయం చేస్తూ తమ వితరణను చాటుకొంటున్నారు. పదో తరగతి ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు ఆకలితో ఉండకూడదని.. ఉదయం సమయంలో అల్పాహారాన్ని అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు గండిమాసానిపేట ఉన్నత పాఠశాలలో సామాన్య శాస్త్రం బోధించే ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి. ఈ విధంగా ఆమె తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ఆమె తన సొంత ఖర్చుతో అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని కొందరైనా ముందుకు వస్తే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్టేకదా....

- న్యూస్‌టుడే, ఎల్లారెడ్డి



విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి

వీరికిదే... పుష్పక విమానం...!



నేటి ఆధునిక కాలంలోనూ ఎడ్ల బండ్లు జుక్కల్ ప్రాంతంలో ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. వాహనాల సదుపాయం అంతంత మాత్రంగానే ఉండటంతో పల్లె ప్రజలు వీటిని ఆశ్రయిస్తున్నారు. ఖండేబల్లూర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబంలోని వ్యక్తులు, బంధువులు, చిన్నారులు పదుల సంఖ్యలో ఎడ్లబండిలో కూర్చొని జుక్కల్ శివారులోని ఎల్లమ్మ మందిరానికి వెళ్లి పూజలు చేసి తిరిగి వస్తుండగా తీసిన చిత్రమిది.

-న్యూస్‌టుడే, జుక్కల్

వంట వెతలు తీరాయి

పుష్కరకాలంగా గోబర్ గ్యాస్ వినియోగం

ఆదర్శం మదన్‌పల్లి క్యాంప్

మాక్లూర్ గ్రామీణం, న్యూస్‌టుడే

గ్యాస్ సిలిండరు అయిపోతే సకాలంలో రాదన్న బెంగ లేదు. నెలనెలా పెరిగే ధరల గురించి చింత లేదు. పాడికి వినియోగించే పశువుల వ్యర్థాలతో నిరాటంకంగా గ్యాస్‌ను ఉత్పత్తి చేసుకుని వంటింటి కష్టాలకు చరమగీతం పాడారు మదన్‌పల్లి క్యాంప్ వాసులు.

మాక్లూర్ మండలం మదన్‌పల్లి క్యాంప్‌లో 20 కుటుంబాలు, 80 మంది జనాభా నివసిస్తున్నాయి. ఇక్కడ సుమారు 335 గేదెలు, జర్సీ ఆవులు ఉన్నాయి. గేదెలు పెట్టే పేడతో మహిళలు చాలా సంవత్సరాలుగా గోబర్ గ్యాస్‌నే ఉపయోగిస్తున్నారు. పాల వ్యాపారంలో స్థానిక మహిళలు జిల్లా వ్యాప్తంగా పేరు గడించారు.

పశువుల పేడ, వ్యర్థాల నుంచి వెలువడే మిథేన్ వాయువే గోబర్ గ్యాస్. వీటితో గ్యాస్ ఉత్పత్తికి ప్రత్యేక ప్లాంట్లను నిర్మించుకోవాలి. ఇంటి ఆవరణలో కొంత ఖాళీ స్థలం ఉంటే సరిపోతుంది. ఈ గ్యాస్‌తో వంటతో పాటు విద్యుత్తు దీపాలను కూడా వెలిగించుకునే అవకాశం ఉంటుంది. చాలా ఏళ్ల కిందటనే ప్రభుత్వం గోబర్ గ్యాస్ పరికరాలను రాయితీపై అందజేసింది. ప్లాంట్ కావాలనుకునే వారు ఇంధన వనరుల కేంద్రంలో పూర్తి వివరాలు పొందవచ్చు.

12 కిలోల పేడతో రెండు పూటల వంట

ఒక రోజులో గేదెలు పెట్టే పేడతో రెండు పూటల వంట చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉదయం పశువుల పేడను రెండు బకెట్ల నీటితో కలపాలి. అందులో ఉన్న గడ్డిని తీసివేసి పేడను, నీటిని మాత్రమే గ్యాస్ ఉత్పత్తి చేసే డోమ్ పక్కన ఉండే చిన్న సిమెంట్ కుండిలో పోయాలి. డోమ్ లోపల జరిగే ప్రక్రియతో మిథేన్ గ్యాస్ వెలువడుతుంది. ఇది చిన్నపైపు సహాయంతో ఇంటిలోని వంట గదిలోకి వస్తుంది. ఈ పైపునకు.. స్టౌవ్‌కు లీకేజీ లేకుండా సరిగా జోడించాలి. లేకపోతే గ్యాస్ వృథా అవుతుంది. పైపు ద్వారా స్టౌవ్ వద్దకు గ్యాస్ చేరుతుంది. ఆన్ చేయగానే మంట వెలుగుతుంది. ఉదయం కలిపిన పేడ నీటితో ఉత్పత్తి అయ్యే ఇంధనంతో అయిదుగురు ఉన్న కుటుంబానికి రెండు పూటలా సరిపడా వంటను వండవచ్చు. డోమ్‌లో పోసిన పేడ నీటిని తదనంతరం పంటలకు ఎరువుగా వినియోగించుకోవచ్చు. దీంతో దిగుబడి ఆశాజనకంగా ఉంటుంది.

అవసరమున్న వారికి నిర్మించి ఇస్తాం

లక్ష్మీకాంత్, ఏఈ, తెలంగాణ నూతన సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ

గోబర్ గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి రూ.20 వేల ఖర్చు వస్తుంది. ప్రభుత్వం తరపున రూ.9 వేలు రాయితీ వస్తుంది. మిగతా రూ.11 వేలు లబ్ధిదారులు చెల్లించాలి. తొలుత రూ.వెయ్యి డీడీని తీసి ఇసుక, గుంత, లేబర్‌ను ఇచ్చినట్లయితే మేమే పూర్తిగా ప్లాంట్‌ను నిర్మించి ఇస్తాం. ఉపాధి హామీ కింద దరఖాస్తు చేసుకుంటే రూ.4,000 వరకు ఆదా అవుతాయి. ఆసక్తి ఉన్న వారు చరవాణి నంబరు 90307 44227లో సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలియజేస్తాం.



కావాల్సినంత గ్యాస్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు

రమాదేవి, మదన్‌పల్లి క్యాంప్.

ఇంటి వద్ద లభించే పేడతో అవసరమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకోవచ్చు. డబ్బులు ఆదా అవ్వడంతో పాటు ఎరువుగా కూడా ఇది ఉపయోగపడుతుంది. ప్రమాదం జరుగుతుందన్న భయం కూడా ఉండదు. ప్రతి రోజు ఎలాంటి సమస్య లేకుండా వంట చేసుకోవచ్చు. నిత్యం పేడ వేస్తే చాలు ఇది చక్కగా పనిచేస్తుంది.



గోబర్‌గ్యాస్ నుంచి గ్యాస్ పైపును తీసుకెళ్తున్న దృశ్యం.



గోబర్ గ్యాస్ ట్యాంక్

పేదల వేదిక...వివాహ వేడుక



దట్టమైన అటవీ ప్రాంతం. కొండ కోనల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం చూడడానికి రెండు కళ్లు చాలవు. కేవలం భక్తినే కాకుండా పేదల వివాహాలకు అండగా నిలుస్తోంది. ఆలయానికి వచ్చే భక్తులకు సేవలు అందించడమే కాకుండా పేద ప్రజలకు తక్కువ ధరతో వివాహ మహోత్సవాలను చేపడుతున్నారు. అనాథలకు ఉచితంగా వివాహాలు జరిపిస్తూ ఆలయ కమిటీ ప్రతినిధులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వివాహానికి వచ్చే ఇరువర్గాల బంధువులకు తక్కువ ఖర్చుతో భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఆలయంలో 6 సంవత్సరాల నుంచి పేదలకు తక్కువ ఖర్చుతో, అనాథలకు ఉచితంగా వివాహాలు జరిపిస్తున్నారు. దాదాపు 30 జంటలకుపైగా వివాహాలను చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు చెబుతున్నారు. పేదలు, అనాథ జంటలు సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకువస్తే ఉచితంగా వివాహాలు చేస్తున్నారు.



బుగ్గ రామలింగేశ్వర ఆలయ ముఖ చిత్రం

✦ అనాథలు, బీదలకు ఉచిత వివాహాలు ✦ ఆదర్శం ఆలయ కమిటీ ప్రతినిధులు

మద్దికుంట (రామారెడ్డి), న్యూస్‌టుడే

ఆలయంలో జరిపే వివాహాలకు తక్కువ రుసుముతో భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. రూ.14 వేలు చెల్లించినట్లయితే 200 మందికి, రూ. 25 వేలను చెల్లిస్తే ఎంత మందికైనా భోజన సదుపాయంను ఏర్పాటు చేస్తున్నారు. ఒక ఫంక్షన్ హాలులో వివాహం చేసుకోవాలంటే దాదాపు 2 నుంచి 3లక్షల వరకు ఖర్చు అవుతుంది. కాని ఆలయంలో తక్కువ ఖర్చుతో వివాహాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మూడు రకాల కూరగాయలు, సాంబారు, స్వీటు, పాపడ, సన్నబియ్యంతో బంధువులకు భోజనాన్ని అందిస్తున్నారు. అనాథలకు ఉచితంగా వివాహం, భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారు.

నిత్యాన్నదానం

బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రతిరోజు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 14 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమం నేటికి నిర్విరామంగా కొనసాగుతోంది. అన్నదానానికి గ్రామస్థులు ప్రతి ఇంటికి క్వింటాలు బియ్యాన్ని ప్రతి సంవత్సరం అందజేస్తారు.




వివాహ రుసుముల పట్టిక

పేద జంటలకు మేలు : రాజేందర్, లహరి



పేద జంటలకు ఆలయ కమిటీ సభ్యుల వల్ల మేలు జరుగుతోంది. బీదవారికి తక్కువ ఖర్చుతో వివాహాలను జరిపిస్తున్నారు. మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో చేయూతనిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చిస్తే జరిగే పెళ్లి ఇక్కడ తక్కువ ఖర్చుతో జరుగుతోంది. ఆలయ కమిటీ సభ్యుల నిర్ణయం వల్ల పేదలకు ప్రయోజనం కలుగుతోంది.

నాణ్యమైన భోజనం: ప్రభాకర్‌స్వామి, పండితుడు



అనాథలకు, పేదలకు ఉచితంగా వివాహాలు జరిపిస్తున్నాం.. ఈ రోజుల్లో వివాహ ఖర్చు అధికంగా ఉంది. ఆలయంలో తక్కువ ఖర్చుతో వివాహాలు చేస్తూ, నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. అనాథలు సరైన ధ్రువపత్రాలతో వస్తే ఉచితంగా వివాహాలు చేయిస్తాం. భవిష్యత్తులో పేదలకు అండగా మరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తాం.

గ్రామస్థుల సహకారంతో : లచ్చిరెడ్డి, ఛైర్మన్



ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో అనాథలకు ఉచితంగా, పేదలకు తక్కువ ఖర్చుతో వివాహాలు జరిపిస్తున్నాం. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఆలయానికి బియ్యాన్ని వితరణ చేస్తున్నారు. దీంతో ప్రతిరోజు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దాతలు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. గ్రామస్థుల సహకారం మరువలేనిది.

అభివృద్ధి కార్యక్రమాలు

ఆలయ అభివృద్ధికి పలు కార్యమాలను చేపడుతున్నారు. వివాహాలకు వచ్చే బంధువులకు, దర్శనం కోసం వచ్చే భక్తులకు వసతి గృహాలను నిర్మిస్తున్నారు. ఆలయంలో 20 పైచిలుకు ఆవులకు నిత్యం సేవలు చేస్తూ వాటికి గోశాల నిర్మాణాన్ని చేపట్టారు. అనాథలకు ఆశ్రమాన్ని నిర్మించి వారికి మూడు పూటలా భోజన వసతిని కల్పిస్తున్నారు.


పసుపు పంట

- ప్రయోగాత్మక పసుపులో అద్భుత ఫలితాలు
- ఎకరానికి 50 క్వింటాళ్లపై రైతుల ధీమా
- నూతన ఒరవడికి శ్రీకారం

అవిశ్రాంత పోరాటం.. దిగుబడులే లక్ష్యం..

\- న్యూస్‌టుడే నిజామాబాద్ వ్యవసాయం


సమృద్ధిగా కాసిన పసుపు వంగడం

ఏళ్ల తరబడి ఒకే రకమైన పసుపుసాగుతో పాత వంగడాలకు కాలం చెల్లింది. ప్రస్తుతమున్న ప్రతికూల మార్కెట్ పరిస్థితులను తట్టుకోవాలంటే నాణ్యమైన ఉత్పత్తులతో పాటు పెట్టుబడులు తగ్గించుకుంటూ దిగుబడులను మరింతగా పెంచుకోవాలి. కొత్త పద్ధతులతో, సరికొత్త వంగడాలతో సాగుకు సన్నద్ధం కావాలి. కానీ ఫలితం వస్తుందో రాదో తెలియని సందిగ్ధంలో ప్రయోగాలు చేసే పరిస్థితుల్లో రైతులు సాహసించడం లేదు. కానీ జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేసిన విశ్రాంత శాస్త్రవేత్త కిషన్‌రెడ్డి కొత్త వంగడాలతో, సరికొత్త పద్ధతులతో రైతులను ప్రోత్సహించి ముందుకు నడిపించారు. ఇప్పుడు గతంలో కనివిని ఎరుగని రీతిలో సత్ఫలితాలు కళ్లముందు కనిపిస్తున్నాయి.

దేశంలోనే అత్యధికంగా పసుపు పండిస్తున్న ప్రాంతాల్లో ఆర్మూర్ ఒకటి. జిల్లా వ్యాప్తంగా ఏటా 32 వేల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. సుమారు 8 నెలల పంట కాలం కావడం, ఎకరానికి రూ.లక్ష వరకు పెట్టుబడులు పెట్టి మార్కెట్ వైపు దీనంగా చూడడం రైతుల వంతవుతుంది.

★ ప్రభుత్వం నుంచి కూడా ఈ పంటకు మద్దతు ధర లేకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకే అమ్ముకోవడం, నష్టాలభారిన పడి రానురాను సాగుకు దూరమవుతున్నారు.

★ ఆధునిక వంగడాలు, శాస్త్రీయ పద్ధతులతో కొత్త ఒరవడి తెస్తేనే భవిష్యత్తు బాగుంటుందని తలిచారు. ముఖ్యంగా పసుపునకు ఆశించే మర్రాకు తెగులు, దుంపకుళ్లు (అడుగురోగం) వంటివి ఎదుర్కొంటే సగం సమస్యలు తీరినట్లేనని భావించారు.

★ ఎంతోకాలంగా పరిశీలనలో ఉన్న ఏసీసీ-79, 40 రకాలతో పాటు రమ్య, దివ్య, కృష్ణ లాంటి వంగడాలపై ప్రయోగాలు చేయాలని ఏరువాక సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేసి పదవీ విరమణ పొందిన డా.కిషన్‌రెడ్డి రెండేళ్ల కాలంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో ఏసీసీ-79 రకాన్ని విస్తృతంగా రైతుల్లోకి తీసుకెళ్తున్నారు.

★ ఆదిలాబాద్ జిల్లా దన్నూర్ ప్రాంతంలో అక్కడి రైతులను వెన్నుతట్టి సాగుకు సంసిద్ధం చేశారు. వారు సాధించిన ఫలితాలను రాష్ట్రస్థాయిలో అందరికి పరిచయం చేసి జిల్లాలోని కొంతమంది అభ్యుదయ రైతులకు అలవాటు చేయించారు.


నిండుగా పండిన కొమ్ము

ఇవీ ప్రయోజనాలు

★ ప్రస్తుతం ఎకరానికి 15-20 క్వింటాళ్లు మాత్రమే పసుపు దిగుబడి వస్తోంది. కానీ ఈ కొత్త వంగడాలతో శాస్త్రీయ పద్ధతులతో కనీసంగా 50 క్వింటాళ్లు దిగుబడి సాధించే అవకాశం ఏర్పడింది. అంటే మూడు రెట్లు ఎక్కువ.

★ కొమ్ము ముక్కలుగా చేసి విత్తితే విత్తనం ఖర్చు ఎకరానికి అయ్యేది రెండున్నర ఎకరాలకు వేసుకోవచ్చు. ఇదివరకు 5-6 క్వింటాళ్లు వాడేది 2-3 క్వింటాళ్లతో సరిపెట్టవచ్చు. దీంతో కనీసం రూ.10 వేల పెట్టుబడి తగ్గించుకునే వీలుంది.

★ బెడ్ పద్ధతిలో రెండు వరుసలకు బదులు మూడు వరుసలుగా విత్తనం వేసి సాగు చేస్తే మంచి ఫలితాలు వచ్చాయి. కొమ్ము పొడవుగా, మందంగా పెరిగింది. నాణ్యతతో కూడుకున్నది కాబట్టి మార్కెట్‌లో మంచి ధరతో వ్యాపారులు కొనేందుకు ఆసక్తి కనబరుస్తారు.

★ కొమ్ము తీయడం పాత పద్ధతి కంటే ఇది అతి సులువు. దీంతో గణనీయంగా కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చు. కనీసం ఎకరా రూ.5 వేలు మిగులుబాటవుతుంది.

★ ముఖ్యంగా పసుపు పంటకు వచ్చే దుంపకుళ్లు, మర్రాకు తెగులును తట్టుకోవడంతో మందుల ఖర్చు రూ.5 వేల వరకు తగ్గుతుంది. నాణ్యమైన పంట వచ్చే వీలుంది.

★ ప్రస్తుతం సాగు చేసే ఎర్రగుంటూరు రకం కంటే అధికంగా 4.3 పసుపుశాతం (కురుకుమిన్) ఉండడంతో వ్యాపారులను ఆకర్షిస్తోంది.

★ స్వల్పకాలిక పంట కావడంతో జనవరి రెండో వారానికే కోత పూర్తి చేసుకోవచ్చు. తదనంతరం రెండో పంట వేసుకునేందుకు అనుకూలంగా ఉంటుంది.

★ ఎకరం ఖర్చు రూ.75 వేలతో సరిపెట్టవచ్చు. దిగుబడి 50 క్వింటాళ్లు వస్తే ప్రస్తుతమున్న సగటు ధరతో (రూ. 7,500) లెక్కకడితే రూ. 3.75 లక్షలు వచ్చే వీలుంది. అంటే ఎకరాకు పెట్టుబడి పోనూ రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించే వీలుంది.

80-100 క్వింటాళ్ల దిగుబడి తీయడమే లక్ష్యం

- డా. కిషన్‌రెడ్డి, విశ్రాంత శాస్త్రవేత్త, ఏరువాక



నూతన వంగడాలను, శాస్త్రీయ పద్ధతులతో సాగుచేస్తే మంచి ఫలితాలుంటాయని ముందుకొచ్చాను. ఎర్రగుంటూరు రకం ఎక్కువగా పిలకలు వేయడం లేదు. విపరీతమైన చీడపీడలు ఆశించి పంట దిగుబడి తగ్గుతోంది. దీంతో కొంత మంది రైతులతో రెండేళ్ల కాలంగా ప్రయోగాలు చేయిస్తున్నాం. అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. ఏసీసీ-73 రకం 4.3 కురుకుమిన్ శాతం రావడంతో పాటు మూడురెట్లు దిగుబడి పెరుగుతోంది. ఖర్చును మరింత తగ్గించి ఎకరాకు 80-100 క్వింటాళ్ల ఎండు పసుపు దిగుబడి తీస్తేగ రైతులు మళ్లీ పసుపు పంటవైపు దృష్టి పెడతారు.

రోగాలను తట్టుకుంటోంది

- సుదర్శన్, మునిపల్లి, జక్రాన్‌పల్లి మండలం



గతేడాది చిన్నాపూర్‌లో సాగు చేసిన ఏసీసీ-79 రకాన్ని పరిశీలించాను. ఈసారి మూడెకరాల పసుపులో ఒక ఎకరంను ప్రయోగాత్మకంగా పండించా. ఇందులో అడుగురోగం, మర్రాకు తెగులు రాలేదు. బెడ్ పద్ధతిలో మూడు గెరెల ద్వారా వేయమని డా.కిషన్‌రెడ్డి ఇచ్చిన సూచన మేరకు సాగు చేశా. మంచి దిగుబడులొస్తాయని నమ్మకం కలిగింది.

280 క్వింటాళ్ల పచ్చి పసుపు

- గడ్డం జైపాల్, అంకాపూర్, ఆర్మూర్ మండలం



ఏటా ఎర్రగుంటూరు రకం పండిచాను. ఈసారి కిషన్‌రెడ్డి సార్ సలహాతో ఏసీసీ-79 రకం వేశాను. తెగుళ్లు, చీడపీడలు పాత వాటితో పోల్చితే చాలా తక్కువ. ఒక్కసారి మాత్రమే మందు పిచికారీ చేశాను. ఇప్పుడున్న పంటను చూస్తే ఎకరానికి 270-280 క్వింటాళ్ల పచ్చి పసుపు వస్తుంది. అంటే కనీసం 55 క్వింటాళ్ల ఎండు పసుపు రావలసి ఉంది.

సావిత్రిబాయి పూలే మహిళల ఆశాజ్యోతి

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: దేశంలోని అన్ని వర్గాల మహిళలకు చదువుకునే హక్కు కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే స్త్రీల ఆశాజ్యోతి అని తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపకులపతి సాంబయ్య అన్నారు. వర్సిటీలో బుధవారం బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆమె జయంతి నిర్వహించారు. ఉపకులపతి, రిజిస్ట్రార్ శివశంకర్ కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. మహిళలందరికీ చదువు అందినప్పుడే ఆమె స్ఫూర్తికి నిజమైన వారసులుగా నిలుస్తారని ఉపకులపతి పేర్కొన్నారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే కృషి చేశారని రిజిస్ట్రార్ శివశంకర్ అన్నారు. మహిళల సాధికారతలో చదువు కీలక పాత్ర పోషిస్తుందని బీసీ సెల్ డైరెక్టర్ ఎల్లోసా అన్నారు. కార్యక్రమంలో టూటా అధ్యక్షుడు రాజారాం, ప్రధాన కార్యదర్శి పున్నయ్య, ప్రిన్సిపల్ శిరీష, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పరీక్షల నియంత్రణాధికారి యాదగిరి, అధ్యాపకులు ఉన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఉపకులపతి, రిజిస్ట్రార్

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో...



తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలో బుధవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. వర్సిటీ బాలుర వసతిగృహంలో పీడీఎస్‌యూ, బాలుర వసతిగృహంలో జాగృతి, టీఆర్‌ఎస్వీ, కేంద్రీయ గ్రంథాలయంలో ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను కొనియాడారు.

మహిళా అధ్యాపకులకు సన్మానం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని తెవివిలో బుధవారం బీసీ విద్యార్థి ఐకాస రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులను ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్, బీసీ విద్యార్థి ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు యెండల ప్రదీప్ సన్మానించారు. వర్సిటీ ప్రిన్సిపల్ శిరీష, అధ్యాపకులు శోభ, నసీం తదితరులను ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఎదుట అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు.

టూటా ఆధ్వర్యంలో నూతన ఏడాది వేడుక

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలో బుధవారం టూటా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఏడాది కేక్‌ను ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ కట్ చేసి సభ్యులకు తినిపించారు. నూతన ఏడాదిలో పరిశోధనలతో పాటు బోధనలో ముందుండాలని ఉపకులపతి కోరారు. ప్రభుత్వ అనుమతితో వర్సిటీలో బోధన, బోధనేతర ఉద్యోగుల భర్తీ చేస్తామని, కెరియర్ అడ్వాన్స్‌మెంట్ పథకం ద్వారా అర్హులైన అధ్యాపకులందరికీ పదోన్నతి కల్పిస్తామని చెప్పారు. వర్సిటీలో శాస్త్ర, సాంకేతిక, సామాజిక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి అనుభవమున్న అధ్యాపకులున్నారని టూటా అధ్యక్షుడు డా.రాజారాం అన్నారు. కార్యక్రమంలో టూటా ప్రధాన కార్యదర్శి పున్నయ్య, ఉపాధ్యక్షుడు సంపత్‌కుమార్, కార్యదర్శులు ఖురేషీ, నందిని, కోశాధికారి అతీక్ సుల్తాన్, సభ్యులు యాదగిరి, అత్తర్ సుల్తానా, శాంతాబాయి, నాగరాజు, ప్రిన్సిపల్ శిరీషతో పాటు బోధన, బోధనేతర ఉద్యోగులు ఉన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ తదితరులు

జాతీయ సెమినార్ బ్రోచర్ల ఆవిష్కరణ

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): ఫిబ్రవరి 2, 3 తేదీల్లో నగరంలోని మహిళా కళాశాలలో నిర్వహించే జాతీయ సెమినార్ బ్రోచర్లను బుధవారం తెవివిలో ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ ఆవిష్కరించారు. పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గిరిజన మహిళల సాధికారత' అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ వసుంధర వివరించారు.

స.హ చట్ట కాలమానిని ఆవిష్కరణ

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): సమాచార హక్కు చట్టం-2018 కాలమానిని తెవివి ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీఐ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం, జిల్లాల అధ్యక్షులు అంకం శ్యాంరావు(కామారెడ్డి), బుజంగం లింగం(నిజామాబాద్), ఉపాధ్యక్షులు మక్సూద్, మహ్మద్ అజర్ తదితరులు ఉన్నారు.



సీనియర్ విజేత: సాందీపని జట్టుకు విన్నర్ కప్‌ను అందజేస్తున్న ఏడీసీపీ శ్రీధర్‌రెడ్డి



సీనియర్: రన్నర్‌కప్‌తో బోధన్ ఆర్కే జట్టు క్రీడాకారులు



జూనియర్ విజేత: విన్నర్ కప్ అందుకుంటున్న నవీపేట పాలిటెక్నిక్ జట్టు

హోరాహోరీగా తుదిపోరు

◆ సీనియర్స్ విజేత కామారెడ్డి సాందీపని

◆ జూనియర్స్ విజేత నవీపేట పాలిటెక్నిక్ కళాశాల ◆ టోర్నీ విజయవంతం



జూనియర్: రన్నర్ కప్‌తో కామారెడ్డి శ్రీభారతి జట్టు క్రీడాకారులు

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: నారాయణ విద్యాసంస్థల సౌజన్యంతో నిర్వహిస్తున్న "స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్" 2017 ఛాంపియన్ షిప్‌ను సీనియర్స్‌లో సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టు, జూనియర్స్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నవీపేట్ జట్టు అందుకున్నాయి. రన్నరప్ ఛాంపియన్స్‌గా సీనియర్స్‌లో ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల, బోధన్ జట్టు, జూనియర్స్‌లో శ్రీభారతి జూనియర్ కళాశాల కామారెడ్డి జట్టు నిలిచాయి. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోరులో ఏడో రోజైన బుధవారం సెమిస్, ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా కొనసాగాయి. ముగింపు ఉత్సవానికి జిల్లా అదనపు డీసీపీ శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు నగదు పురస్కారాన్ని, కప్‌లను, ప్రశంసా పత్రాలను అందజేశారు. టోర్నీకి జిల్లా ప్రాయోజకులుగా ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థలు, కేర్ డిగ్రీ కళాశాల వ్యవహరించాయి. క్రీడాకారులకు వైద్యసేవలను అందించేందుకు జయ ఆసుపత్రి సిబ్బంది సునీల్, ఆనంద్ హాజరయ్యారు. సీనియర్ మ్యాచ్‌లకు ఆకుల నాగరాజు, మహేందర్ అంపైర్లుగా, జి.సందీప్ స్కోరర్‌గా వ్యవహరించారు. జూనియర్ మ్యాచ్‌లకు మహేష్, మణి అంపైర్లుగా, షారుఖ్, విశాల్ స్కోరర్‌గా ఉన్నారు.

ఫైనల్ పోరు

సీనియర్స్‌లో సాందీపని : సాందీపని డిగ్రీ కళాశాల, కామారెడ్డి జట్టు ఛాంపియన్ షిప్ కప్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌మ్యాచ్‌లో సాందీపని జట్టు 6 వికెట్ల తేడాతో ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల బోధన్ జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్కే జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. జట్టులో ఫిరోజ్ 14 పరుగులు, రఫీ 13 పరుగులు చేశారు. సాందీపని జట్టు బౌలర్స్ సీహెచ్ శ్రీకాంత్ 2 వికెట్లు, ఆమీర్ సోహెల్ 2 వికెట్లు తీశారు. ఆ పిమ్మట బ్యాటింగ్ చేసిన సాందీపని జట్టు 9 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. సాందీపని జట్టులో ఫిరదౌస్ 33 పరుగులు, మహ్మద్ ఆమీర్ 11 పరుగులు చేశారు. ఆర్కే బౌలర్స్ సోహెల్‌అలీ 2 వికెట్లు, జుబేర్ 1 వికెట్ తీశారు.

జూనియర్స్‌లో నవీపేట పాలిటెక్నిక్.. : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నవీపేట జట్టు జూనియర్స్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో పాలిటెక్నిక్ నవీపేట జట్టు 3 పరుగుల ఆధిక్యంతో శ్రీభారతి జూనియర్ కళాశాల, కామారెడ్డి జట్టుపై గెలుపొందింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పాలిటెక్నిక్ నవీపేట జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 89 పరుగులు చేసింది. జట్టులో శివరాజ్ 32*(24, 4×5) పరుగులతో రాణించాడు. వినయ్ 18 పరుగులు చేశాడు. శ్రీభారతి జట్టు బౌలర్స్ రాజశేఖర్ 3 వికెట్లు, రాజు, సుమంత్ చేరో వికెట్ పడగొట్టారు. ఆపిమ్మట బ్యాటింగ్‌కు దిగిన శ్రీభారతి జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. జట్టులో దినకర్ 37* (25, 6×3) పరుగులు, వికాస్ 20* పరుగులతో రాణించినా ఫలితం దక్కలేదు. పాలిటెక్నిక్ బౌలర్స్ నోమాన్, అర్బాబ్, వినోద్‌లు తలా ఒక వికెట్ తీశారు.





సీనియర్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న ఆర్కే ఇంజినీరింగ్ - సాందీపని డిగ్రీ కళాశాల జట్టు క్రీడాకారులు

సెమీస్‌పోరు

సీనియర్స్‌లో సాందీపని కామారెడ్డి విజయభేరి.. : వికెట్-ఏ పై జరిగిన మొదటి సెమిస్ మ్యాచ్‌లో సాందీపని డిగ్రీ కళాశాల, కామారెడ్డి జట్టు ఆర్.కె. డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టుపై విజయభేరి మోగించింది. టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న సాందీపని జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 105 పరుగులు చేసింది. జట్టులో ఫిరదౌస్ 36 (19, 4×2, 6×3)పరుగులు చేశాడు. శ్రీకాంత్ 14 పరుగులు చేశాడు. ఆర్.కె.జట్టు బౌలర్స్ అఖిలేష్ 2 వికెట్లు, సమీర్ ఒక వికెట్ పడగొట్టారు. ఆ పిమ్మట బ్యాటింగ్‌కు దిగిన ఆర్.కె.జట్టు 9.5 ఓవర్లలో 60 పరుగులకే ఆలౌటై ఓటమిపాలయింది. జట్టులో అఖిలేష్ 13 పరుగులు చేశాడు. సాందీపని బౌలర్లలో జునైద్ 4 వికెట్లు ఫిరదౌస్ 2 వికెట్లు తీశారు.

ఆర్కే ఇంజినీరింగ్ జయకేతనం.. : వికెట్-ఏపై జరిగిన రెండో సెమిస్ మ్యాచ్‌లో ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల బోధన్ జట్టు 17 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ జట్టుపై జయకేతనం ఎగరవేసింది. టాస్‌గెలిచి వైద్యకళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్కే జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. జట్టులో ఫిరోజ్ 55 (25, 4×7, 6×3) పరుగులు చేశాడు. వైద్యకళాశాల బౌలర్లలో క్రాంతి 2 వికెట్లు, రామ్‌బాబు వికెట్ తీశారు. ఆపిమ్మట బ్యాటింగ్‌కు దిగిన వైద్యకళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 89 పరుగులు చేసి ఓటమి చెందింది. జట్టులో క్రాంతి 19 పరుగులు, ముఖేష్ 15 పరుగులు చేశారు. ఆర్కే బౌలర్స్‌లో మాన్సూర్, మోహిసిన్‌లు చేరో రెండు వికెట్లు పడగొట్టారు.



జూనియర్స్ విభాగంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న నవీపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల - కామారెడ్డి శ్రీభారతి జూనియర్ కళాశాల జట్ల క్రీడాకారులు

జూనియర్స్ విభాగం శ్రీభారతీ కామారెడ్డి విజయం.. : వికెట్-బిపై జరిగిన మొదటి సెమిస్ మ్యాచ్‌లో శ్రీభారతి కళాశాల కామారెడ్డి జట్టు 10 వికెట్ల తేడాతో ప్రభుత్వ పాలిటెక్నిక్ నిజామాబాద్ జట్టుపై విజయం సాధించింది. టాస్‌గెలిచి శ్రీభారతి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాలిటెక్నిక్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జట్టులో రాజేష్ 28 పరుగులు, నిఖిల్ 17 పరుగులు చేశారు. శ్రీభారతి బౌలర్లలో సుమంత్ 2 వికెట్లు, చంద్రశేఖర్, రాజశేఖర్‌లు చేరో వికెట్ పడగొట్టారు. ఆపిమ్మట బ్యాటింగ్‌కు దిగిన శ్రీభారతి జట్టు 9.1 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 81 పరుగులతో సునాయస విజయాన్ని అందుకుంది. జట్టులో రాజశేఖర్ 42* (36, 4×3, 6×2)పరుగులు, సుమంత్ 32* (20, 6×4) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

పాలిటెక్నిక్ నవీపేట గెలుపు..!! : వికెట్-బిపై జరిగిన రెండో సెమిస్ మ్యాచ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ నవీపేట జట్టు 27 పరుగుల ఆధిక్యంతో ఠాగూర్ కళాశాల బాన్సువాడ జట్టుపై గెలుపొందింది. టాస్‌గెలిచి ఠాగూర్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాలిటెక్నిక్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది. జట్టులో అస్మర్ 25 పరుగులు చేశాడు. ఠాగూర్ బౌలర్స్‌లో నవీద్, ఆద్నాన్ చేరో రెండు వికెట్లు తీశారు. ఆపిమ్మట బ్యాటింగ్ చేసిన ఠాగూర్ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసి ఓటమి పాలైంది. పాలిటెక్నిక్ బౌలర్లు నోమాన్ 2 వికెట్లు, వినోద్ అర్బాబ్ చేరో వికెట్ పడగొట్టారు.



వైద్య సహాయం అందించేందుకు వచ్చిన నిజామాబాద్‌కు చెందిన జయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది



ఈనాడు టోర్నమెంట్‌కు ఎంపైర్లుగా, స్కోరర్లుగా సహకరించిన వారు



JUNIOR INTER
Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H^+]

pH = –log [5×10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1×10^{-7}] = 6.96

$\therefore$ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H^+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore$ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor. $NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ ముక్కుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైనదైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీవో డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరఫున కేంద్రమంత్రి సురేష్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీవో నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్ఠవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీవో నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన'లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీవో నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీవోలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్చలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇది దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్రాన్సా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికరక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్ లాపిన్ అభిప్రాయపడ్డారు.

> ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయి సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయి సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


పుట్టింది ఎప్పుడంట?

- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.





ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి




దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?



1. We [ ] with our (nose)
2. We [ ] with our (eyes)
3. We [ ] with our (ear)
4. We [ ] with our (tongue)
5. We [ ] with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.నయా రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్‌ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See 3.Listen 4.Taste 5.Touch

58 క్వింటాళ్ల చౌకబియ్యం పట్టివేత

బోధన్, న్యూస్‌టుడే: బోధన్‌లోని శక్కర్‌నగర్ చౌరస్తాలో బుధవారం ఉదయం ట్రాలీ ఆటోరిక్షాల్లో తరలిస్తున్న 58 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్, హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని బిలోలికి బియ్యం రవాణా చేస్తుండగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు వీటిని గుర్తించారు. నిందితులు సాజిద్, ముస్తాక్, సోమమోహన్, జాఫర్‌ను అరెస్టు చేశారు. వాహనాలను ఠాణాకు తరలించారు. బియ్యం ఎవరి నుంచి సేకరించారనే విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారు. విజిలెన్సు విభాగం డిప్యూటీ తహసీల్దార్లు వసంత, వెంకటశశిభూషన్ పంచనామా నిర్వహించారు. పోలీసులు పట్టుకున్నవి చౌక బియ్యమేనని నిర్ధరించి విచారణ చేయాల్సిందిగా వారు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



పట్టుబడిన చౌకబియ్యం వాహనాలతో పోలీసులు

నాలుగో తరగతి యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన నాగరాజు ఎన్నిక అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో ఎన్నికలు జరగ్గా రాష్ట్ర కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పని చేస్తున్న నాగరాజుకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు.



నాగరాజు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఢీజే రిపీట్

01:15 స్టే..పూలిష్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 టాప్స్

10:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గె, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయే - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:** 12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వరి పొలాల్లో ఎలుకల నిర్మూలన
2. వేరుశనగలో జిప్సం ఆవశ్యకత
3. పసుపు సాగులో ఇందూరు యువ రైతు ఆదర్శం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



ఈటీవీ తెలంగాణ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఐఐసిటి
2. ఆటోమేటిక్ స్టార్టర్ల స్థానంలో 'కిసాన్‌రాజా' కొత్త పరికరం పనితీరుపై రైతుల హర్షం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.



వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్ (ఆదిలాబాద్ వ్యవసాయం)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు, విజయ డెయిరీ, ఆదిలాబాద్

దొడ్డిదారిన పంచాయతీల కైవసానికి కుట్ర

● దీక్షలో తెదేపా నాయకుల ధ్వజం

ఆర్మూర్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ, సర్పంచి ఎన్నికలను పరోక్ష పద్ధతిన నిర్వహించి దొడ్డి దారిన పంచాయతీలను కైవసం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం యాదాగౌడ్ విమర్శించారు. పరోక్ష పద్ధతిన సర్పంచుల ఎన్నికలను నిర్వహించాలన్న ప్రభుత్వ యోచనను నిరసిస్తూ బుధవారం ఆర్మూర్‌లో తెదేపా నాయకులు ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందర చేపట్టిన రిలే దీక్షలో రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం యాదాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ నగేష్, పట్టణాధ్యక్షుడు జి.వి.నర్సింహారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విపక్ష నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉదయం పురపాలక మాజీ ఛైర్మన్ కంచెట్టి గంగాధర్ తెదేపా నాయకులకు పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించగా, సాయంత్రం భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బద్దం లింగారెడ్డి వారికి పండ్లరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా తెదేపా, కాంగ్రెస్, భాజపా, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సర్పంచి ఎన్నికల్లో గెలవలేమనే భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం పరోక్ష పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఈ యోచనను వెంటనే విరమించుకోవాలని, గతంలో మాదిరి ప్రత్యక్ష పద్ధతిన సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగామోహన్ ఛక్రు, పట్టణ భాజపా అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలిగోట ప్రశాంత్, మాదిగ యువసేన జిల్లా ఇన్‌ఛార్జి మైలారం బాలు, జిల్లా ఉపాధ్యక్షుడు మోతె భూమన్న, ఇతర నాయకులు తెదేపా నాయకుల దీక్షకు సంఘీభావం తెలిపారు. తెదేపా నాయకులు జక్క లింగారెడ్డి, జ్యోతి నారాయణ, దంతాల ఆనంద్, జావిద్, అర్వపల్లి లక్ష్మిపతి, జక్కుల రాజేశ్వర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రాజాగౌడ్, భోజన్న, నర్సాగౌడ్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్



పీడీకి వినతిపత్రం అందజేస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శివాజీనగర్, న్యూస్‌టుడే: మాత, శిశు సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని జిల్లా సంక్షేమాధికారిణి స్రవంతికి టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతిప్రతం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐసీడీఎస్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారులతో చర్చించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

విజేత కామారెడ్డి జట్టు

వినాయక్‌నగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని నాగారాంలో గల రాజారాం స్టేడియంలో వి.వెంకటస్వామి జ్ఞాపకార్థం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ టీ-20 లీగ్ బుధవారం ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సిద్దిపేట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కామారెడ్డి జట్టు 19.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసి విజయం సాధించింది. కామారెడ్డి బ్యాట్స్‌మెన్ అరవింద్‌రెడ్డి 62 బంతుల్లో 92 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. బ్యాటింగ్‌లో రాణించిన అరవింద్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.వేయి బహుమతిగా అందించారు. అంపైర్లుగా బి.శ్రీనివాస్ నాయక్, మహ్మద్ అజీజ్‌లు వ్యవహరించారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న పోటీల నిర్వాహకులు

ఫీజుల పెంపుపై రాద్ధాంతం వద్దు: ట్రస్మా

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తిరుపతి రావు కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఫీజుల పెంపుపై కొందరు రాద్ధాంతం చేయడం తగదని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ట్రస్మా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రైవేటు పాఠశాలలు ఫీజులు దండుకుంటున్నాయని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం పది శాతం ఫీజుల పెంపు అనేది కేవలం హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ పాఠశాలలే లబ్ధి పొందుతున్నాయన్నారు. కానీ చిన్న పాఠశాలలకు ఎలాంటి లాభం చేకూరడం లేదన్నారు. దాదాపు 1400 చిన్న పాఠశాలలు మూతపడ్డాయని, ప్రభుత్వం చిన్న పాఠశాలలకు 10 శాతం కాకుండా ఇంకా కొంత శాతం వరకు ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పించి ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం పాఠశాల నిర్వహణ ఖర్చులు పెరిగాయని, సొసైటీలను లాభాపేక్ష లేకుండా నడపాలనే నిర్ణయం వల్ల కొంత నష్టం జరుగుతుందన్నారు. పాఠశాలల ఆదాయాలను బట్టే ఉపాధ్యాయులకు జీతాలను నిర్ణయిస్తామన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ఇతర రాష్ట్ర కార్పొరేట్ పాఠశాలలను తొలగించడంతో మన రాష్ట్ర పాఠశాలలు మరింత మెరుగైన విద్యను అందించగలుగుతామన్నారు. రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ఫీజులున్న పాఠశాలల్లో ఈ పెంపు అంతంత మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షుడు జయసింహగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు మోహన్, నర్సింహరావు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు

'మైనార్టీలను మోసం చేస్తున్న ప్రభుత్వం'

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఖాజా ఫక్రుద్దీన్ అన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట డీసీసీ అధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, మైనార్టీ విభాగం జిల్లా ఛైర్మన్ సమీర్ హైమ్మద్‌తో కలిసి బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మూడున్నర సంవత్సరాలు గడిచిపోతున్నా ఇప్పటికీ రిజర్వేషన్లను అమలు చేయకుండా మోసం చేస్తోందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశవ్యాప్తంగా రెండు కోట్ల వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు జన్‌ధన్ ఖాతాలో ప్రతి ఒక్కరికి రూ.15 లక్షల వరకు జమ చేస్తామని హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చలేక పోయిందన్నారు. మైనార్టీలకు కేటాయించిన ఉపాధ్యాయ పోస్టులకు ప్రత్యేకంగా ఉర్దూ డీఎస్సీ నిర్వహించి మైనార్టీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పారు. నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట మైనార్టీ కాంగ్రెస్ నాయకుల నిరసన

6న రైతులతో ముఖాముఖీ

● టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర ప్రముఖుల రాక

ఆర్మూర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల ఆరో తేదీన ఆర్మూర్ మండలం ఆలూరు గ్రామంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహిస్తామని మాజీ సభాపతి సురేష్‌రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు రాజారాంయాదవ్ తదితరులతో కలిసి ఆయన బుధవారం ఆలూరులో ముఖాముఖీ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమ నిర్వహణపై చర్చించిన అనంతరం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. రైతులతో ముఖాముఖీ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనమండలిలో విపక్ష నేత షబ్బీర్‌అలీ, శాసనసభలో ఉప నాయకుడు, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, కిసాన్‌ఖేత్ మజ్దూర్ రాష్ట్ర నాయకులు, ఇతర ముఖ్య నేతలు విచ్చేస్తారని తెలిపారు. పసుపు, ఇతర పంటల మద్దతు ధర గురించి ఈ ముఖాముఖీ కార్యక్రమంలో చర్చిస్తామని, పసుపు పండించే ఇతర జిల్లాల నుంచి రైతు ప్రతినిధులు పాల్గొంటారని ఆయన చెప్పారు. కనీస మద్దతు ధర లేని పసుపు, ఇతర పంటలకు మద్దతు ధరపై రైతులతో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, కంచెట్టి గంగాధర్, పీసీ. భోజన్న, గంగామోహన్ ఛక్రు, యాల్ల సాయరెడ్డి, మచ్చర్ల జితేందర్‌రెడ్డి, నర్మె నవీన్, ఏలేటి నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న సురేష్‌రెడ్డి, రాజారాంయాదవ్

ఆర్మూర్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోండి

నందిపేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా పీహెచ్‌సీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట్ సూచించారు. నందిపేట్ మండల కేంద్రం లోని పీహెచ్‌సీలో బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు దివ్య, ఆనంద్ సిబ్బంది పాల్గొన్నారు.

తెరాసలో చేరిక

మెట్‌పల్లి(మాక్లూర్), న్యూస్‌టుడే: మెట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బుధవారం తెరాస తీర్థం పుచ్చుకున్నారు. మత్స్య కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్వర్యంలో కొంత మంది యువకులు హైదరాబాద్ వెళ్లి ఆర్మూర్ శాసనసభ్యుడు జీవన్‌రెడ్డిని కలిశారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి తెరాసలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మాస్త ప్రభాకర్, చింతల మోహన్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న అమృతలత, ఉపాధ్యాయులు

అంతర్జాతీయస్థాయికి ఎదగాలి

మామిడిపల్లి (ఆర్మూర్ గ్రామీణం), విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి నైపుణ్యం ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలని విజయ్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు డా॥ అమృతలత అన్నారు. బుధవారం ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆమె అభినందిస్తూ మాట్లాడారు. హైదరాబాద్‌లో అండర్-17 టెన్నిస్ వాలీబాల్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన దోండి ఆకాంక్ష, మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-17 రోల్‌బాల్ బాల బాలికల విభాగంలో కరణ్‌సాయి, వినీల పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత తెలిపారు. హర్యానాలో ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని రుపికారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎర్రం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిల్లలకు రాత పుస్తకాలు అందజేస్తున్న డీఈవో రాజేష్

బడిఈడు పిల్లలందరికీ ప్రాథమిక విద్య

ఇస్సాపల్లి, రాంపూర్ (ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలకు ప్రాథమిక విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేష్ అన్నారు. బుధవారం ఆయన ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో ఇటుకలు తయారు చేస్తున్న కూలీల పిల్లలు చదివేందుకు ఇటుక బట్టీల దగ్గర ఆవాసేతర పని ప్రాంత పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉచితంగా రాత పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, పెన్నులను డీఈవో రాజేష్ అందించి మాట్లాడుతూ....కార్మికుల పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తామన్నారు. ఇక్కడ ప్రారంభించిన పాఠశాలలో 72 మంది బాల బాలికలను చేర్పించి ఇద్దరు విద్యా వలంటీర్లను నియమించినట్లు మండల విద్యాశాఖాధికారి పింజ రాజగంగారాం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి మెట్టు నరేష్, జీసీడీవో స్వర్ణలత, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, ఇటుక బట్టీల నిర్వాహకులు బుజ్జి, లింగం, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ కంపు ?

- పల్లెల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రం
- చేతులెత్తేసిన సర్పంచులు

మాక్లూర్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పాలకులు పదే పదే చెబుతున్నా...ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా జరుగుతోంది. ముఖ్యంగా పంచాయతీలకు నిధుల కొరత ఏర్పడటంతో పల్లెల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా వేధిస్తోంది. కార్మికులకు జీతం చెల్లించలేని దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సర్పంచులు చేతులెత్తేయడంతో మురుగు కాలువలు ఘోరంగా మారుతున్నాయి. ఆర్మూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న అపరిశుభ్రతపై 'న్యూస్‌టుడే' కథనం.

మాక్లూర్‌లో...

మండల పరిధిలో 22 గ్రామ పంచాయతీలున్నాయి. కేవలం నలుగురు మాత్రమే కార్యదర్శులున్నారు. మాక్లూర్, వల్లభాపూర్, అమ్రాద్, మాందాపూర్, గొట్టుముక్కల, డీకంపల్లి, గుంజిలి తదితర ఊర్లలో పారిశుద్ధ్యం లోపించింది. నిధులు, కార్మికుల కొరత మూలంగా ఆయా పంచాయతీలు నాలుగైదు నెలలకోసారి మాత్రమే కూలీలచే పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నాయి. దీని వల్ల ఎక్కడ చూసినా అపరిశుభ్రమైన వాతావరణం కనిపిస్తోంది. దీంతో ప్రజలు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు.



వల్లభాపూర్‌లో రోడ్డు పక్కన పారుతున్న మురుగునీరు



మాక్లూర్‌లో డ్రైనేజీ దుస్థితి

నందిపేటలో...

మండల పరిధిలో 28 గ్రామ పంచాయతీలున్నాయి. కేవలం ఆరుగురు కార్యదర్శులే పని చేస్తున్నారు. పంచాయతీలకు నిధుల లేమి తీవ్రంగా వేధిస్తోంది. నందిపేట, వెల్మల్, బాద్గున, తల్వేద గ్రామాల్లో కార్మికుల కొరత ఉంది. దీంతో ఎప్పుడో ఒకసారి పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. మిగతా ఊర్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రధాన వీధుల్లో, కాలువల్లో చెత్త, చెదారం నిండింది. అపరిశుభ్రతను తొలగించనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

ఆర్మూర్‌లో...

మండలంలో 20 గ్రామ పంచాయతీలున్నాయి. ఏడుగురు కార్యదర్శులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆలూర్, పెర్కిట్, మామిడిపల్లి, గోవింద్‌పేట్ తదితర ఊర్లలో పారిశుద్ధ్య సమస్య నెలకొంది. రహదారులపై, ఇళ్ల ముందు నుంచి మురుగునీరు ప్రవహిస్తోంది. పంచాయతీ కార్మికుల కొరత మూలంగా ఈ దుస్థితి దాపురించింది. మొత్తం మీద మూడు మండలాల్లోనూ పారిశుద్ధ్య సమస్య ప్రజలను ఎంతో ఇబ్బంది పెడుతోంది.

కార్మికుల కొరత వల్లే



కమ్మరి గోపాల్, మాక్లూర్

తక్కువ వేతనం ఇవ్వడం వల్ల పంచాయతీ కార్మికులు పని మానేస్తున్నారు. వారి కొరత వల్ల పారిశుద్ధ్యం లోపిస్తోంది. పంచాయతీలను మరింత బలోపేతం చేయాలి. వ్యగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం తేవాలి. ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించాలి. ఐదారు ఊర్లకు ఒక కార్యదర్శి మాత్రమే ఉన్నందున అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

నిధులు లేనందనే



సక్రియానాయక్, ఎంపీడీవో

పంచాయతీలకు సరిగా నిధుల రానందున పారిశుద్ధ్య సమస్య నెలకొంది. రహదారులపై, మురుగు కాలువల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్త, చెదారం వేయొద్దు. త్వరలోనే అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచుతాం. ఇంటి పన్ను చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలి.

ప్రజా సమస్యలపై చర్చ

నందిపేట్, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజా సమస్యలపై చర్చించారు. మండలంలోని కుద్వాన్‌పూర్, డొంకేశ్వర్, నికాల్‌పూర్ తదితర గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. ఇందులో ప్రజా సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



కుద్వాన్‌పూర్ గ్రామ సభలో నాయకులు, ప్రజలు

మూడు చోట్ల గ్రామసభలు

గుంజిలి,చిన్నాపూర్,మదన్‌పల్లి(మాక్లూర్), న్యూస్‌టుడే: మండల పరిధిలోని గుంజిలి, చిన్నాపూర్, మదన్‌పల్లిలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈవోపీఆర్‌డీ సురేందర్ తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐక్యంగా ఉంటూ ప్రగతి సాధించాలని గ్రామస్థులకు సూచించారు. చిన్నాపూర్‌లో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. మదన్‌పల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు చెలిమెల ప్రమీల, సుధాకర్, లత ం పాల్గొన్నారు.



విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న షీ టీం సభ్యురాలు లక్ష్మి

కరాటేతో ఆత్మరక్షణ

ఆర్మూర్ గ్రామీణం, (న్యూస్‌టుడే): ఆడ పిల్లల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేష్ పేర్కొన్నారు. బుధవారం ఆర్మూర్ మండలం పెర్కిట్ కేజీబీవీలో విద్యార్థినులు, పీఈటీలకు తెలంగాణ షీటీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని 25 కేజీబీవీల నుంచి ఒక్కో పాఠశాల నుంచి నలుగురు విద్యార్థినులు, ఒక పీఈటీని ఎంపిక చేసి మూడు రోజుల పాటు శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇక్కడి శిక్షణ అనంతరం విద్యార్థినులు, పీఈటీలు ఆయా పాఠశాలల్లోని విద్యార్థినులకు ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ మాట్లాడుతూ... విద్యార్థినులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారాం, ఆర్మూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, జీసీడీవో స్వర్ణలత, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి గంగామణి, పీఈటీలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చమటోడ్చిన విద్యార్థులు

మాక్లూర్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మానిక్‌బండార్‌లో బుధవారం కాకతీయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ముందుగా ఊర్లో ర్యాలీ జరిపారు. ప్రమాదకరమైన ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించారు. విద్య ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రధాన వీధుల్లో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించారు. దట్టంగా మొలచిన ముళ్ల పొదలను నరికేశారు. ఏపుగా పెరిగిన గడ్డిని పీకేశారు. దాదాపు రెండు గంటల పాటు వారు శ్రమదానం చేశారు. అనంతరం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సాయిరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి అంజనికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెత్తను తొలగిస్తున్న విద్యార్థినులు

ఆర్మూర్

విరాళాల సేకరణ

ఆర్మూర్ గ్రామీణం, (న్యూస్‌టుడే): జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఆర్మూర్ మండలంలోని పలు గ్రామాల్లోని దేవాంగ సంఘం సభ్యుల నుంచి విరాళాలు సేకరించారు. ఆర్మూర్ పట్టణంలో నిర్మించనున్న సామాజిక భవన నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సభ్యుల నుంచి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో కొంగి మోహన్, బొప్పెన సురేష్, కొంగి సదాశివ్, బెన్కినారాయణ, కామని రామ కృష్ణ, డేర మోహన్, పుచ్చుల మోహన్, పసుపుల చిన్నయ్య, డా॥నారాయణ, దొంద హన్మాండ్లు, బొప్పెన గంగాధర్ కామని భూమయ్య, బాంపెల్లి లక్ష్మణ్, తొగర్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఫత్తేపూర్ (ఆర్మూర్ గ్రామీణం): ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేముల ప్రకాష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పాలు, కోడిగుడ్డు కేంద్రాల్లోనే తినాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తుల ప్రవీణ్, ఉపాధ్యాయులు జిందం నరహరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, కృష్ణవేణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి సేవలు సదాస్మరణీయం



స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయికి నివాళులు



సిద్దార్థ కళాశాలలో...



నివేదిత విద్యా సంఘం ఆధ్వర్యంలో..



లిల్లీపుట్ పాఠశాలలో....



ఫత్తేపూర్ ఉన్నత పాఠశాలలో...



మాందాపూర్‌లో

ఆర్మూర్, ఆర్మూర్ గ్రామీణం, ఆర్మూర్ పట్టణం,మాక్లూర్: దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సావిత్రిబాయి అందించిన సేవలు మరువలేనివని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం. అశోక్ పేర్కొన్నారు. బుధవారం స్వేరోస్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎల్‌కే. ఆసుపత్రిలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి చేసిన కృషిని భారతజాతి ఎన్నటికి మరచిపోదని తెలిపారు. స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి, సాంస్కృతిక కార్యదర్శి సౌడ రవి, సుంకరి గంగాధర్, మోతె మోహన్, శ్రీనివాస్, బాబూరావ్, ఇతర స్వేరోస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిద్దార్థ డిగ్రీకళాశాలలో..

ఆర్మూర్ సిద్దార్థ డిగ్రీ కళాశాలలో సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నవీన్‌యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినులు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ కొప్పుల నరేష్, వైస్‌ప్రిన్సిపల్ రాకేష్‌గౌడ్, అధ్యాపకులు ఉమేశ్వర్, బాలరాజ్, రాజేశ్వర్, దామోదర్, శైలజ, అర్చన, మౌనిక, విద్యార్థినులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న స్వాతిసింగ్

అందరూ భాగస్వాములు కావాలి

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణంలోని 4, 16వ వార్డుల్లో బుధవారం మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ పర్యటించి మహిళా సంఘాల ప్రతినిధులకు సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి అందజేస్తున్న రెండు చెత్త బుట్టల్లో తడి, పొడి చెత్తను నిల్వచేసి ఆరుబయట పారేయకుండా బల్దియా వాహనంలోనే వేయాలని ఆమె సూచించారు. స్వచ్ఛ ఆర్మూర్- స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఛైర్మన్ కోరారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ లింగాగౌడ్, కౌన్సిలర్లు పండిత్ ప్రేమ్, నరసింహారెడ్డి, పోల మధుకర్, టీఎంసీ ఉషశ్రీ, మహిళలు పాల్గొన్నారు.

తెరాస నాయకులకే యంత్రలక్ష్మి

నందిపేట్, న్యూస్‌టుడే: తెరాసకు చెందిన నాయకులు, కార్యకర్తలకే యంత్రలక్ష్మి పథకం ఫలాలను అందిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి నర్సాగౌడ్ అన్నారు. నందిపేట్‌లో బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ యంత్రలక్ష్మి పథకం అమలులో పారదర్శకత లోపిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ తెరాస నాయకులకు యంత్రాలను అందిస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికే పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ఇంద్రుడు, లోక హన్మండ్లు ఉన్నారు.

బాలిక అదృశ్యం



హసీనా

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణం రంగాచారినగర్‌కు చెందిన బాలిక హసీనా కనిపించకుండా పోయింది. సీఐ సీతారాం కథనం ప్రకారం... రంగాచారినగర్‌కు చెందిన ఎం.డి. వహినొద్దీన్ పెద్ద కూతురు శాహెదాబేగం అనారోగ్యంతో మరణించగా ఆమె 17 ఏళ్ల కూతురు హసీనా తాతగారింట్లో ఉంటూ ఇక్కడే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. గత నెల 31న వహినొద్దీన్ ఆయన భార్య పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి మనుమరాలు హసీనా ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల వెదికినప్పటికీ ఆమె జాడ తెలియకపోవడంతో బుధవారం పోలీసుకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

ఆర్మూర్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని శ్రీమాన్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొట్టూరు అశోక్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలో, సంతలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాలిథిన్ సంచులకు బదులు జూట్ సంచులు వాడాలని సూచించారు. కొంత మందికి ఆయన ఉచితంగా జూట్ సంచులు అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన తెదేపా నాయకులు

నందిపేట్: నందిపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు బుధవారం తెరాసలో చేరారు. అన్నారం గ్రామానికి చెందిన చంద్రభూషణ్ రెడ్డి, గంగాసరం గ్రామానికి చెందిన మహిపాల్, సుదర్శన్ తదితరులు హైదరాబాద్‌కు వెళ్లి ఎమ్మెల్యేను కలిసి ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.



నూకల విజయ్‌కుమార్, ప్రభాకర్, శేఖర్‌ను పరామర్శిస్తున్న ఆర్డీవో

నూకల సోదరులకు పరామర్శ

ఆర్మూర్, న్యూస్‌టుడే: మాతృ వియోగంతో బాధపడుతున్న తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు నూకల విజయ్‌కుమార్, ఆయన సోదరులు ప్రభాకర్, శేఖర్, సుదర్శన్‌లను రాజకీయ, అధికార, అనధికార ప్రముఖులు బుధవారం పరామర్శించారు. ఆర్డీవో శ్రీనివాస్, జక్రాన్‌పల్లి మండల తహసీల్దార్ సతీష్‌రెడ్డి, అంకాపూర్ సొసైటీ ఛైర్మన్ మార గంగారెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అనుబంధ అధ్యక్షుడు రాజన్న, పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్న రవికుమార్, రోటరీ మాజీ జిల్లా గవర్నర్ పద్మ మురళి, ప్రజాసైన్స్ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పట్వారీ తులసీకుమార్, ఇతర ప్రముఖులు నూకల సోదరులను పరామర్శించారు.

సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

మాందాపూర్(మాక్లూర్), న్యూస్‌టుడే: నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఈఈ కీమా నాయక్ బుధవారం మాందాపూర్‌ను సందర్శించారు. అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. గత కొన్నేళ్లుగా మాందాపూర్, గొట్టుముక్కల శివారులోని సుమారు 400 ఎకరాలు సాగు నీరందక బీడుగా మారిన వైనం చూసి చలించిపోయారు. అనంతరం గుత్ప ఎత్తిపోతల పథకానికి సంబంధించిన స్టోరేజీ ట్యాంకును పరిశీలించారు. అక్కడ సంప్ హౌజ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు తెచ్చుకోవాలని గ్రామస్థులకు సూచించారు. సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారితో చెప్పారు.



ట్యాంకు పరిసరాలను పరిశీలిస్తున్న కీమా

యువత-మీభవిత మంచి కార్యక్రమం

శివాజీనగర్, న్యూస్‌టుడే: పరీక్ష సమయంలో విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా యువత మీభవిత అనే మంచి కార్యక్రమాన్ని టీజీవీపీ నిర్వహించడం అభినందనీయమని న్యాయవాది సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్ సుబేదార్ అన్నారు. బుధవారం స్థానిక విశ్వశాంతి కళాశాలలో టీజీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువత-మీభవిత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నూతన ఉత్సాహాన్ని అందించడం మంచి విషయమన్నారు, పరీక్షల కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఇండియన్ ఆర్మీ నవీన్, వక్త ప్రవీణ్, భానుచందర్, శ్రీకాంత్, ప్రవీణ్, గోపీ, శైలేష్, అనిరుధ్ పాల్గొన్నారు.



నేత్రపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

లయన్స్ నేత్ర పరీక్షలు

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ భవన్‌లో ప్రజలకు నేత్రవైద్య పరీక్షలు నిర్వహించారు. నేత్రవైద్య అధికారి భుజంగరెడ్డి రోగులను పరీక్షించారు. తొమ్మిది మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించి వారిని ఉచిత శస్త్రచికిత్స కోసం లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించామని క్లబ్ అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి, జోనల్ ఛైర్మన్ అంబల్ల తిరుపతి తెలిపారు. కోశాధికారి నీరజ్‌కుమార్, క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి

శివాజీనగర్, న్యూస్‌టుడే: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఎండీ యూసుఫ్ డిమాండు చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని డీఎంఈ రమేశ్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

బాన్సువాడ

కుర్మ సంఘం అధ్యక్షుడిగా గంగాధర్

రుద్రూర్, న్యూస్‌టుడే: మండల కుర్మ సంఘం అధ్యక్షుడిగా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సంఘం ఉపాధ్యక్షుడిగా సంతోష్, కార్యదర్శిగా మల్లేష్, సహాయ కార్యదర్శిగా గంగారాం, సంయుక్త కార్యదర్శిగా పోశెట్టి, కోశాధికారిగా మల్లేష్, సలహాదారుడిగా సాయిగొండ ఎన్నికైనట్లు తెలిపారు.

గ్రామసభ వాయిదా

దేశాయిపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని దేశాయిపేట్‌లో బుధవారం గ్రామసభను వాయిదా వేశారు. సభకు వివిధ శాఖల అధికారులు రావాల్సి ఉండగా పంచాయతీ కార్యదర్శి రాము మాత్రమే హాజరుకావడంతో గ్రామస్థులు సభ నిర్వహించవద్దని పట్టుబట్టారు. దీంతో గ్రామసభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు కార్యదర్శి ప్రకటించారు.

చలిపులి..చిన్నారులు ఉక్కిరిబిక్కిరి

★ వ్యాధిగ్రస్తులపై ప్రభావం ★ జాగ్రత్తలు పాటిస్తే మేలు



బీర్కూర్‌లో చలి మంట కాచుకుంటున్న చిన్నారులు

బీర్కూర్, న్యూస్‌టుడే: కొద్ది రోజులుగా చలి పంజా విసురుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. చిన్నారులు చలిని తట్టుకోలేక తల్లాడిల్లుతున్నారు. చలికి తాళలేక వ్యాధుల బారిన పడుతున్నారు. కనిష్ఠ ఉష్ణోగ్రత 11.3 డిగ్రీలకు పడిపోయింది. సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు జనం ఇళ్లలో నుంచి బయటకు రాలేకపోతున్నారు. ఆస్పత్రులు పిల్లల వ్యాధులు కిటకిటలాడుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే చిన్న పిల్లలకు సంక్రమించే న్యూమోనియాతో పాటు పెద్దలకు ఉన్న అస్తమాను చలి నుంచి రక్షణ పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత మరికొంత రోజులు ఉండనున్న నేపథ్యంలో పలువురు వైద్యులను 'న్యూస్‌టుడే' పలకరించి వారి సలహా, సూచనలతో అందిస్తున్న కథనం..

*వారం రోజులుగా చలి గాలులతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొద్ది రోజుల పాటు చలి తీవ్రత ఇలాగే ఉండవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తుండటంపై ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైన ఉంది. గత పది రోజులు చలి తీవ్రత కారణంగా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ తదితర మండలాల్లో చిన్న పిల్లలు జబ్బుల బారి పడటంతో ఆసుపత్రులు జనంతో రద్దీగా మారాయి.

ఆరోగ్య జాగ్రత్తలు

చలి తీవ్రతకు చిన్న పిల్లలే అధికంగా అనారోగ్యాలకు గురవుతున్నారు. వారిలో రోగనిరోధశక్తి తక్కువగా ఉండటమే ప్రధాన కారణం. ఈ ఏడాది చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో న్యూమోనియా తదితర కేసులు నమోదవుతున్నాయి.

బ్రాంక్యోలైటెస్: ఇది వైరల్ తరహాలాంటిది. నెలన్నర నుంచి 3 నెలల చిన్నారుల్లో అకస్మాత్తుగా దగ్గు, జలుబు రావటంతో పాలు పక్కసెల్పులు వస్తాయి ఈ తరహా కేసుల్లో చాలా వరకు మరణించే ప్రమాదం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. చికిత్స విధానంలో ఆంటీబయోటిక్స్ అందించటం ఎక్కువ అవసరం ఉండదు. నెబులైజేషన్, ఫ్లూయిడ్స్ ద్వారా నయం చేసుకోవచ్చు.

బ్రాంకో న్యూమోనియా: వీరిలో జలుబు ఎక్కువగా ఉంటుంది. తీవ్ర జ్వరం ఉండి పక్కసెల్పులు కూడా వస్తాయి. వీరికి ఆంటిబయెటిక్స్, ఫ్లూయిడ్స్ ద్వారా చికిత్స అందిస్తారు.

అస్తమా మాదిరి న్యూమోనియా: చలికాలంలో అలర్జీతో పాటు అస్తమా మాదిరి న్యూమోనియా వస్తుంటుంది. పిల్లికోతల్లాంటి శబ్దాన్ని పిల్లలు చేస్తుంటారు. వీరికి ప్రతి 20 నిమిషాలకు ఒకసారి నెబులైజేషన్ చేయాల్సి వస్తోంది. అస్తమా తీవ్రత ఎక్కువైతే స్టెరాయిడ్ ఇవ్వాల్సి వస్తుంది. 5 సంత్సరాల పిల్లలకు సంక్రమిస్తుంది.

*పిల్లలకు బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి వస్తే ముక్కుకు, చెవులకు మాస్కులు ధరించాలి.



ఆసుపత్రిలో చిన్నారులకు చికిత్స చేయిస్తున్న తల్లిదండ్రులు

*చల్లటి నీరు కాకుండా వేడి చేసిన నీళ్లను మాత్రమే తాగించాలి.

*ఇళ్లలో సైతం లోపల పరిసరాలు వెచ్చగా ఉండేందుకు 100 వాట్స్ బల్బులు వాడాలి.

*పక్కసెల్పులు వస్తే మూఢ నమ్మకాలు నమ్మి పసరులాంటివి చిన్నారులకు తాగించకూడదు. వెంటనే చిన్న పిల్లలకు ఆసుపత్రి వైద్యుడిని సంప్రదించాలి.


క్రమం తప్పకుండా మందులు వాడాలి



దిలీప్‌కుమార్- వైద్యాధికారి, బీర్కూర్

అస్తమా, సీవోపీడీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు చలికాలంలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు పాటించాలి. క్రమం తప్పకుండా మందులు వాడాలి. అత్యవసరమైతేనే చలిలో బయటకు వెళ్లకపోవడం చాలా మంచిది. విహార యాత్రలు, వెళ్లకుండా ఉండటంతో పాటు బయ దొరికే చల్లటి నీటిని తీసుకోకుండా జాగ్రత్త పడాలి. రెండు రోజుల కంటే ఎక్కువగా జ్వరం జలుబు, దగ్గు, దమ్ము, జ్వరంతో బాధ పడుతుంటే తప్పనిసరిగా వైద్యున్ని సంప్రందించాలి.

వెచ్చని దుస్తులు ధరించాలి



తోట కిరణ్‌కుమార్- చిన్న పిల్లల వైద్యులు, బాన్సువాడ

చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ప్రత్యేకించి అప్పుడే పుట్టిన పిల్లల్లో ఎటువంటి రోగాలైనా త్వరగా వచ్చే అవకాశాలు ఉంటాయి. చలికాలంలో ముఖ్యంగా ఈ సీజన్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతల దృష్ట్యా జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి. పిల్లలను నిరంతరం తల్లులు పర్యవేక్షించాలి. వెచ్చటి దుస్తులు ధరించటంతో పాటు ఉదయం ఎండ వచ్చిన తర్వాతనే బయటకు తీసుకెళ్లటం ఉత్తమం. దగ్గు, జలుబు, దమ్ము లక్షణాలు కనిపిస్తే తక్షణమే ఆసుపత్రిలో చూపించి వైద్యం చేయించుకోవటం ప్రధానం.

అన్ని వర్గాల ప్రజలకు చేయూతనివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

చందూర్, వర్ని(రుద్రూర్), న్యూస్‌టుడే: కులమతాలకు అతీతంగా మధ్యతరగతి, పేద ప్రజలకు చేయూతనివ్వాలని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి సూచించారు. మండలంలోని చందూర్ గ్రామంలో బుధవారం గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. రెడ్డి సంఘం కాలమానిని ఆవిష్కరించారు. రెడ్డి సంఘానికి నిధులు కేటాయించాలని పలువురు కోరారు. సంఘ ఆవరణలో కల్యాణ మండపం నిర్మించుకోవడానికి రెండు విడతల వారీగా రూ.10లక్షల నిధులు అందజేస్తానని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలు కల్యాణ మండపంలో శుభకార్యాలు చేసుకునేలా చూడాలని తెలిపారు. ఐక్యతగా ఉంటేనే ఏదైనా సాధించగలమన్నారు. సమావేశంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సవరణలో పొరపాట్లను దృష్టికి తేవాలి



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి తహసీల్దారు విఠల్

దోమలేడ్గి(కోటగిరి), న్యూస్‌టుడే: భూదస్త్రాల ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సవరణలో ఇంకా ఏమైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోటగిరి ఇన్‌ఛార్జి తహసీల్దారు విఠల్ పేర్కొన్నారు. దోమలేడ్గి గ్రామంలో భూదస్త్రాల ప్రక్షాళనలో భాగంగా సవరించిన 1బీలను బుధవారం రైతులకు అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ల పరిశీలన పూర్తవడంతో గ్రామ సభను నిర్వహించారు. రైతుల భూములకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు వారి పరిశీలనలో వెల్లడైన అంశాలను తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి విఠల్, వీఆర్వో అశోక్, రైతులు పాల్గొన్నారు.

తప్పుల్లేని వన్‌బీలతో రైతులకు ప్రయోజనం

బీర్కూర్, న్యూస్‌టుడే: గ్రామాల వారీగా సేకరించిన భూ దస్త్రాల ప్రక్షాళన వివరాలను చేతి రాత పహాణీల్లో నమోదు చేసిన తప్పుల్లేని వన్‌బీలు రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయని మండల గిర్దావర్ మోహన్ అన్నారు. బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో రెవెన్యూ అధికారులు చేతి రాత పహాణీల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. భూ దస్త్రాల కార్యక్రమాల్లో భాగంగా రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలు పట్టాదారు పేర్లు, తప్పులు, విస్తీర్ణం తదితర వివరాలను తప్పులులేకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. చేతి రాత పహాణీల నమోదు చేసిన అనంతరం ఆన్‌లైన్లో క్రోడికరించి తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. తర్వాత పట్టాదారులకు చివరి వన్‌బీ పత్రాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, వీఆర్వోలు సంగమేశ్వర్, అంజు, దత్తు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించాలి

మైలారం(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు వివరాలను ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు విఠల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా ముందుస్తు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలని పీహెచ్‌సీ పర్యవేక్షకురాలు నీలవేణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని ఆమె సందర్శించారు.

కేంద్రానికి ఎంత మంది వచ్చి టీకాలు వేయించుకున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి బుధవారం నిర్వహించే టీకాల వైద్య శిబిరం వివరాలను ఎప్పటికప్పుడు దస్త్రాల్లో పొందుపర్చాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్నారులకు తట్టు, పొంగు, కోరింతదగ్గు రాకుండా డీపీటీ, గర్భిణులకు ధనుర్వాతం సోకకుండా టీటీ ఇంజక్షన్లు వేయించుకోవాలన్నారు. ఇందులో ఆరోగ్య కార్యకర్త సునీత, ఆశా కార్యకర్తలు శోభ, లాలమణి, బాలమణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ అభ్యర్థులకు ముఖాముఖి



ముఖాముఖి నిర్వహిస్తున్న సీడీపీవో అనురాధ

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థులకు బుధవారం బాన్సువాడ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో అనురాధ ముఖాముఖి నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు, తదితర వాటిని పరిశీలించారు. బీర్కూరు, నస్రుల్లాబాద్, నిజాంసాగర్, పిట్లం మండలాల నుంచి 66 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్నవారందరికి ముఖాముఖి నిర్వహించారు. శుక్రవారం ప్రాజెక్టు పరిధిలోని మూడు మినీ అంగన్‌వాడీ టీచర్లు, ఎనిమిది ఆయాలకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు సీడీపీవో తెలిపారు. వాటికి 37 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ముఖాముఖిలోని వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

అందరికి ఆరోగ్య లక్ష్మి భోజనం

నస్రుల్లాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కార్యకర్త ఆస్మ అన్నారు. బుధవారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత నెలలో చేపట్టిన పని, ఈ నెలలో చేయాల్సిన పనులపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య లక్ష్మి భోజనం చేయని వారికి అవగాహన కల్పించేలన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గంగామణి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్‌లో మాట్లాడుతున్న ఆరోగ్య కార్యకర్త ఆస్మ

బాన్సువాడ

కేసీఆర్ కిట్ వరం



నెమ్మిలో కేసీఆర్ కిట్‌పై అవగాహన కల్పిస్తున్న పర్యవేక్షకురాలు కృష్ణ వేణి

నెమ్లి(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: కేసీఆర్ కిట్ ఆడ బిడ్డలకు వరం లాంటిదని ఆరోగ్య పర్యవేక్షకురాలు కృష్ణ వేణి అన్నారు. బుధవారం నస్రుల్లాబాద్ మండలం నెమ్లిలోని ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ కిట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను వివరించారు. రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచి త్రివేణి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రీలత, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల ఆశాజ్యోతి

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలేనని ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్రుల్లాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. సావిత్రి బాయి త్యాగశీలని, కులమతాలకు అతీతంగా ఉద్యమించిన ప్రేమ స్వరూపినిగా కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బాన్సువాడ పట్టణం: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాన్సువాడలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వనం గంగాధర్ మాట్లాడుతూ... మహిళల అక్షరాస్యతకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం బాన్సువాడ అధ్యక్షుడు మట్టసాయిలు, కార్యదర్శి శేఖర్, సంజీవ్, లక్ష్మణ్, రాజ్ మహ్మద్, దాసరి గంగాధర్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణం: బాలికల పాఠశాలలు ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉచితంగా విద్యను అందించి స్త్రీల పట్ల గౌరవాన్ని పెంచారన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్‌లో పాఠశాలలో..



నస్రుల్లాబాద్‌లో ..

బాన్సువాడ పట్టణం: నెహ్రూ యువజన కేంద్రం, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బాన్సువాడ మహిళా జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాధ్యపకురాలు జయకుమారి మాట్లాడుతూ...మహిళలకు ఆదర్శవంతురాలైన పూలేను మరిచిపోలేమన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్, నెహ్రూ యువజన కేంద్రం సభ్యులు సునీల్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న మాలధారులు

అయ్యప్ప మాలధారులకు ఇరుముడులు

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో బుధవారం అయ్యప్ప మాలధారులకు ఇరుముడుల కార్యక్రమాన్ని నిర్వహించారు. 41 రోజులు నియామ నిష్ఠలతో అయ్యప్ప దీక్షలను పూర్తి చేసిన 19 మంది మాలాధారులకు ఇరుముడులను గురుస్వాములు కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేకంగా మెట్ల పూజ, అర్చనలు, అభిషేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో గురుస్వాములు గుడికొండ లింగం, వీరేశం, కిష్ట్యానాయక్, రామకృష్ణారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మదీక్షను విజయవంతం చేయాలి

కోటగిరి, న్యూస్‌టుడే: సీపీఎస్‌ఈయూ విధానాన్ని రద్దు చేయాలని తలపెట్టిన అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయుత ధర్మదీక్షకు సంబంధించిన గోడప్రతులను బుధవారం కోటగిరి మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఆవిష్కరించారు. ఉద్యోగుల కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న దీక్షకు తరలిరావాలని కోరారు. ఇందులో ఎంఈవో నరేశ్‌కుమార్, టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా కార్యదర్శి గోపాల్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి యోగివివేక్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సాయిలు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



నీరు పోస్తున్న తహసీల్దార్ కిష్టాృనాయక్

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

బీర్కూర్, న్యూస్‌టుడే: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తహసీల్దారు కిష్ట్యానాయక్ అన్నారు. బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ పరిసరాల్లో నాటిన మామిడి తోటలో మొక్కలను పరిశీలించి నీరుపోశారు. పశువుల బారిన పడకుండా మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయించాలని సిబ్బందికి సూచించారు. ఇతర కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం సిబ్బంది నీరు పోయాలని సూచించారు.

గ్రామాభివృద్ధి అందరి బాధ్యత

మోస్రా, వర్ని(రుద్రూర్), న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధి అందరి బాధ్యతని వర్ని జడ్పీటీసీ సభ్యుడు గుత్ప విజయభాస్కర్ రెడ్డి సూచించారు. మండలంలోని మోస్రా గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి చర్చించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి

నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రహదారులను అభివృద్ధి పర్చాలని, కుళాయిల ద్వారా తాగునీటి వృథా అరికట్టాలని, పారిశుద్ధ్య సమస్యలు నివారించాలని ప్రజలు విన్నవించారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సభల్లో సర్పంచి సాయిరాం యాదవ్, ఎంపీటీసీ సభ్యులు కంది మల్లేష్, మహేందర్, పంచాయతీ కార్యదర్శి సౌందర్య పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరందించాలి

సోంపూర్, కల్లూర్(కోటగిరి), న్యూస్‌టుడే: గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సోంపూర్ గ్రామస్థులు పేర్కొన్నారు. బుధవారం సోంపూర్, కల్లూర్ గ్రామాల్లో సభలు నిర్వహించారు. సోంపూర్ గ్రామంలో తాగునీటి పైపులు పగిలి మురుగునీరు సరఫరావుతుందని తెలిపారు. పైపులైన్ లీకేజీల మరమ్మతులు చేపట్టాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికి ఫలితం లేకుండాపోయిందన్నారు. పైపులైన్ మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరాచేయాలని గ్రామస్థులు కోరారు. కల్లూర్ గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్యంపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సోంపూర్, కల్లూర్ సర్పంచులు త్రియంబక్‌రావు, సావిత్రి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గంగాధర్, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూర్, సంగోజీపేట్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కొల్లూర్, సంగోజీపేట్ గ్రామాల్లో సర్పంచులు శోభారాణి, సాయిలు అధ్యక్షతన బుధవారం సభలు నిర్వహించారు. ముందుగా కార్యదర్శులు రవి, అనిత మూడు నెలలకు సంబంధించి ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సర్పంచులు సూచించారు.

నెమ్లి, బొప్పాస్‌పల్లి, మైలారం, సంగెం (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని నస్రుల్లాబాద్ సర్పంచి అరిగె సాయిలు అన్నారు. బుధవారం నస్రుల్లాబాద్, మైలారం, నెమ్లి, సంగెం, బొప్పాస్‌పల్లి గ్రామాల్లో సభలను



నస్రుల్లాబాద్ గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచి సాయిలు

తిరుపతి రావు కమిటీ రద్దు చేయాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేస్తున్న ఫీజుల దోపిడీపై అధ్యయనం కోసం నియమించిన తిరుపతి రావు కమిటీని రద్దు చేయాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కౌన్సిలర్ సభ్యుడు సంగమేశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం బీర్కూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుపతిరావు కమిటీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారన్నారు. అధిక ఫీజుల వసూలు చేసేందుకు పచ్చజెండా ఊపినట్లుగా కమిటీ తీరు ఉందని పేర్కొన్నారు. ఈ కమిటీని రద్దు చేసి ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. సమావేశంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు సురేష్, హన్మాండ్లు, గంగాధర్, విజయ్, జైపాల్ దత్తు, శివ పాల్గొన్నారు.



దస్త్రాలను తనిఖీ చేస్తున్న లక్ష్మారెడ్డి

అన్ని సదుపాయాలు కల్పించాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో అన్ని సదుపాయాలు కల్పించాలని వెనుకబడిన తరగతుల అభివృద్ధి రాష్ట్ర పర్యవేక్షణ అధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టిక, నిత్యావసర సరకుల నిల్వ దస్త్రాలను పరిశీలించారు. నూతన భవనానికి వెచ్చించిన నిధుల గురించి వార్డెన్ రాములు ద్వారా తెలుసుకొన్నారు. భవన నిర్మాణం రూ.56 లక్షలతో చేపట్టినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి వసతి గృహానికి ప్రహరీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సరిపడ గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్లు, బల్బులు పనిచేయకపోతే ఎప్పటికప్పుడు అమరుస్తున్నారా లేదానని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి కేశవులు, వార్డెన్ రాములు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఎత్తోండ(కోటగిరి), న్యూస్‌టుడే: ఎత్తోండ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం అమలు తీరును ఎంఈవో నరేశ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు సరిపడ భోజనం పెడుతున్నారా? రుచిగా ఉంటుందా? వారానికి మూడు రోజులు కోడి గుడ్లు అందిస్తున్నారా తదితర వివరాలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు భోజనం చేసి చేశారు. ఆహార పట్టికకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని సూచించారు. భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నగేష్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సాయిలు తదితరులు ఉన్నారు.